జనవరి - 2026

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పత్ప్రేహు | కొదవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొదవటికంటి | 05 |
| హృదయ స్పందన | కె.ఇ. రాజేంద్ర | 07 |
| నూతన స్వభావము | హన్నాకృప డెస్క్ | 08 |
| సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 09 |
| చూచుచున్న దేవుడు | సాక్ష్యము | 10 |
| బైబిల్ ప్రాముఖ్యత | హన్నాకృప డెస్క్ | 13 |
| మదర్ తెరీసా | వై. ప్రసాద్‌రావు | 15 |
| తల్లిదండ్రులారా! | కె.ఇ. రాజేంద్ర | 17 |
| క్రీస్తు ఇన్ఫ్లుయెన్సర్ | డా॥ సుష్మ, నెల్లూరు | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| నమ్మదగిన దేవుడు | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-13 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**

B.A.,B.L.,



**చందా వివరాలు :**

**సంవత్సర చందా రూ. 350/-**

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లాపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726




**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


| సీరియల్ నంబరు | |
|---|---|

సంపాదకీయం....

# నూతన క్రియ

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

ప్రపంచవ్యాప్తంగా అనేక మతాలు ఉన్నాయి. ప్రతి మతానికి కొన్ని పండుగలు ఉంటాయి. కానీ, అన్ని మతాలవారు నూతన సంవత్సరాన్ని పండుగలాగా జరుపుకుంటారు. నిజానికి నూతన సంవత్సరానికి అంత ప్రాధాన్యత ఉందా? ఇంగ్లీషు సంవత్సరాది అని, తెలుగు సంవత్సరాది అని ఒక్కొక్క జాతి మధ్య సంవత్సర ప్రారంభం ఒక్కొలా ఉంటే ఏది నిజమైనదని నమ్మాలి. నిర్గమ.12:2లో దేవుడైన యెహోవా మోషేతో మాట్లాడుతూ, 'ఇది మీ సంవత్సరమునకు మొదటి నెల' అని చెప్పాడు. అది ఏ నెల అనే దానికంటే కూడా ఆ సంధర్భం చాలా ప్రాముఖ్యం. ఆ సంధర్భం ఏంటంటే ఇశ్రాయేలీయులు బానిసత్వం నుండి విడిపింపబడ్డారు. అప్పటి నుండే వారికి సంవత్సరం ప్రారంభమయ్యింది. మనం ఈ లోకానుసారమైన జీవితం జీవిస్తూ సాతానుకి బానిసగా బ్రతికినంతకాలం మన సంవత్సరం ప్రారంభమవ్వదు. సాతాను బంధకాల నుండి విడుదల పొందిన రోజునే మనకి మొదటి సంవత్సరం, మొదటి నెల, మొదటి రోజు. అదే మనకి నూతన సంవత్సరం అవుతుంది తప్ప, సాతాను బానిసత్వంలో ఉంటూ ఎన్ని నూతన సంవత్సరాలు జరుపుకున్నా మనకి నూతనత్వము ఆపాదించబడదు. రూపాంతరం చెందకుండా నూతనమనేది వర్తించదు. గొంగళిపురుగు సీతాకోకచిలుకగా మారడానికి జరిగే ప్రక్రియ మనలో జరిగినప్పుడే మనం రూపాతంరం చెందుతాము. ఎంతో అసహ్యంగా కనిపించే గొంగళిపురుగు అందమైన సీతాకోక చిలుకగా మారడానికి ఒక 'క్రియ' జరుగుతుంది. లార్వా, ప్యూపా దశలను దాటి సీతాకోకచిలుకగా మారడానికి సుమారు నెలరోజులు పడుతుంది. ఈ నెల రోజులు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా ధ్యానముద్రలో గడుపుతుంది. మనం కూడా గొంగళిపురుగులా అసహ్యంగా కనిపించే ఈ పాపపు జీవితాన్ని వదలి సీతాకోకచిలుకలా అందమైన పరిశుద్ధ జీవితం జీవించాలంటే మనలో కూడా క్రియ జరగాలి. 'మారాలి' అనే నిర్ణయం తీసుకుంటే సరిపోదు, అందుకు తగట్టుగా నీ జీవన విధానం ఉండాలి. నీ హృదయంలో ఈ లోకసంబంధమైన ఆలోచనలు ఉన్నంతకాలం మారలేవు. నీ హృదయము దున్నబడి, వాక్యమనే విత్తనము విత్తబడి, దేవుని సంబంధమైన ధ్యానముద్రలో ఉన్నప్పుడు మాత్రమే దేవుడు నీ కొరకు 'నూతన క్రియ' జరిగించి, పరిశుద్ధమైన జీవితంలోకి రూపాంతరం చెందేలా చేస్తాడు. అప్పుడు మాత్రమే నీ హృదయంలో విత్తబడిన వాక్యము మొలకెత్తి ఫలిస్తుంది. ఈ లోకాశలనే సాతాను బంధకముల నుండి నీవు విడుదల పొంది క్రొత్త జీవితం జీవించాలని నీవు కోరుకుంటే 'నూతన క్రియ' జరిగించుమని నేడే దేవున్ని వేడుకో. సాతాను బానిసత్వం నుండి విడుదల పొందిన రోజునే నీకు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది.

**-కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 1095729434O**

సీరియల్

# జప్నత్పనేహు

**(యోసేపు జీవిత చరిత్ర)**

**- కొడవటికంటి**

ఆసెనతు ప్రసవించే రోజు, ఆమె యొక్క ప్రసవ వేదన, ఆ అరుపుల వలన ఆ రాత్రంతా జప్నత్ప మెలుకువతోనే ఉన్నాడు. మొదటి కాన్పు అయినందువలన అనుభవ శాలులైన మంత్రసానులు ఉండినప్పటికి, స్త్రీ ప్రసవవేదన ఎటువంటిదో, తన భార్య వేదనను చూస్తేనే కాని అర్థం కాలేదు. తన తల్లి ఈ విధంగానే ఎఫ్రాతా యొద్ద నొప్పులు పడిన సంగతి గుర్తుకు వచ్చినప్పుడు... తన కళ్ళు చెమ్మ గిల్లాయి. అక్షాపు చాలాకాలం క్రితమే తండ్రి అయియు న్నందున తన ప్రక్కనే ఉండి మాటలలో పెట్టి తన ధ్యాసని మరల్చేవాడు.

దేవుడు తనకిచ్చిన తొలి కానుకను మొదటిసారి చూచినప్పుడు తనలో కలిగిన భావోద్రేకం ఇంతకు ముందు తన జీవితమంతా ఎప్పుడూ అనుభవించనిది. సృష్టిలో ఆ శిశువు కన్నా విలువైన ప్రాణి తనకు ఎక్కడ కనిపించనట్లుగా, ఈ బిడ్డకోసమే ఇన్ని సంవత్సరాలు జీవించినట్లుగా, ఇక ముందు కూడా జీవించబోతున్నట్లుగా అనిపించింది. అంతమాత్రాన దేవుని యెడల తన భావనలో ఏమి మార్పు రాకపోగా, ఆయన మీద మరి ఎక్కువగా ఆధారపడవలసి వచ్చేటట్లుగా అనిపించింది. ఆసెనతుతో జీవితం ఉద్రేకతతో మొదలైతే, ఈ బిడ్డ ద్వారా జీవితం గాంభీర్యమైంది. ఈ బిడ్డ రాకతో అసంపూర్తిగా ఉన్న చక్రగతి పరిపూర్ణమైంది. ఆసెనతులో మాతృత్వం నిండుకుంది. మాతృత్వం ఆమె అందానికి వింత శోభను చేకూర్చినదే కాని, వికారిని చేయలేదు. పరిపూర్ణ అంగసౌష్టవంతో ఆమె పరిభ్రమిం చింది. ఇంతవరకు కొండల మీద ప్రవహించిన సెలయేరు, సమతలంలో తన నడక ప్రారంభించినట్లుంది.

జప్నత్ప రోజురోజుకు ఐగుప్తులో లీనమైపోయాడు. పిరమిడ్లు ఐగుప్తుకు ఎట్లా సంకేతమో, జప్నత్ప ఆ దేశ పరిపాలనకు సంకేతము. జప్నత్ప పేరు పలుకని మనిషి ఐగుప్తులో ఒక్కడు కూడా ఉండడేమో. నిద్రలేవగానే ఫరో మొదలు చెరసాలలో ఉన్న ఖైదీ వరకు 'జప్నత్ప' అనే పేరు రోజులో ఒకసారైనా పలుకకుండా, నిద్రకు ఉపక్ర మించలేని స్థితిలో ఉన్నారు. ఆసెనతు ఎన్నడూ రాజ్యాంగ విషయాలు తన భర్తతో మాట్లాడలేదు. అందువలన జప్నత్ప రాజ్యాంగ విషయాలలో ఆమె సలహా కోరలేదు. ప్రతిదినము తన బాధ్యతలు పూర్తిగా నెరవేర్చనిదే తన విషయం ఆలోచించడం అన్యాయం అనుకొని, దేవుని వలన తన పెనిమిటి సెలవిచ్చిన వాక్కు నెరవేర్చబడే వరకు ఆ వాక్కు జప్నత్పని వెంటాడుతుంది.

ఏ విషయంలోను ఎన్నడును చూపుతోనైనా తనను నొప్పించని ఆసెనతు అనే ఈ మాతృమూర్తి విషయంలో దేవుడు ప్రత్యేక శిల్పిగా మారేడా? అని అనుకునేవాడు. ఒకగంటైనా ఆమె సాన్నిధ్యంలో గడిపితే, పగలు పన్నెండు గంటల ప్రయాస మరచి మరుసటి రోజు స్వీకరించవ లసిన బాధ్యతలకు సంబంధించిన బలం పొందేవాడు. రాత్రి ఒక్కగంట అయినా జప్నత్పనేహు యొక్క సహ వాసంలో, సన్నిధిలో, రాబోయే దినము కొరకు నెమ్మది, నిశ్చలంగా జీవించగల్గిన ఆత్మస్థైర్యాన్ని ఆసెనతు సమకూర్చుకునేది.

వివాహమై నాలుగు సంవత్సరాలు గడిచాయి. అంటే చెరలో నుండి సింహాసనా ధీశుడై ఇప్పటికి నాలుగు సంవత్స రాలు. వియాన్, అక్షాపు, థేమానులను తన స్నేహితులుగా మాత్రమే భావించాడు. కలలోనైనా వారిని తన పనివారిగా చూడలేదు. జప్నత్పలో విరసిన ఆ భావన ఆ ముగ్గురూ మరచిపోలేదు. ఇప్పుడు పేరుకు మహారాజైనా, ఫరో తన కంటే పెద్దవాడైనా, తన ఈడు వానివలె దిగి వచ్చి, సంవత్స రాలు గడచే కొలది స్నేహితునిగా మారాడు. అయినా జప్నత్ప ఈ విషయంలో ఏనాడు అలుసు తీసుకోలేదు. అంత అవసరం లేకపోయినా ఏదో ఒక మిషతో ఫరో జప్నత్పనేహు అధికార మందిరాన్ని దర్శించే వాడు. మొదట్లో అది ఇబ్బందిగా ఉన్నా తర్వాత అలవాటై పోయింది.

తొలి అనుభవం రెండవ దేశాటనకు దారి చూపించు తుంది. ఈసారి ప్రయాణం కూడా ఆసెనతు గర్భవతి అయినప్పుడు నిర్ణయించబడింది. ఇంతకుముందు పర్యటన శంకుస్థాపనవంటిదైతే నేటి పర్యటనలో పర్యవేక్షణా ధికారిగా పయనించాల్సి వచ్చింది. ప్రతి పట్టణంలో రాబోయే కరవును ఎదుర్కోడానికి కట్టిన కోటలవంటి ధాన్యాగారాలు, వాటిని పరిపాలించే యంత్రాంగం ఐగుప్తునకు ప్రత్యేక శోభను సమ కూర్చాయి. ఇంతకుముందు ప్రజలకు అందమైన అధికారిగా కనబడిన జప్నత్ప, ఇప్పుడు ప్రతి కుటుంబమునకు 'భోజనము సిద్ధపరచుచున్న సోదరుని'వలె కనిపించాడు. ఈసారి పర్యటన ఒక సంవత్సరం పైగా తీసుకుంది.

పర్యటన ముగిసి ఇంటికి వచ్చేటప్పటికి ఆసెనతులో మార్పు ఏమి కనిపించలేదు. పైగా ప్రక్కనే నిలబడి చూస్తున్న తన కుమారుని చూచి, "దేవుడు నా సమస్త బాధను నా తండ్రి ఇంటి వారినందరిని నేను మరచిపోవునట్లు చేశాడు. "మనష్షే..." అన్నాడు. గబగబ ఇంటి లోపలికి వెళ్ళి ఉ య్యాలలో ఉన్న పసిబిడ్డను చూచి ఎత్తుకొని, "నాకు బాధ కలిగిన దేశమందు దేవుడు నన్ను అభివృద్ధి పొందించెను. "ఎఫ్రాయిము..." అని అన్నాడు. ఆసెనతు, జప్నత్ప ముఖం చూస్తూ తన కుమారుల పేర్లు పలికేటప్పుడు అతని పెదవుల కదలిక గమనిస్తూ నవ్వుతుంది. అది చూచి జప్నత్ప, "ఆసెనా..." అన్నాడు. "నువ్వు ప్రసవించే సమయంలో నేను దగ్గర లేనని కోపం వచ్చిందా..?" అని అడిగాడు.

"నాది ఒకరోజు కష్టం. మీది ప్రతిరోజు కష్టం. మీకష్టంలో నేను పాలుపంచు కోలేకపోయానని బాధ" అంది.

"ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే ఐగుప్తులో ఈ సంతోషం. తర్వాత నైలు నది జయించి ప్రవహించిన ఈ ఇసుక ఎడారి, నైలును జయిస్తుంది. ఏడు సంవత్సరాలు నైలు చెరలో ఉంటుంది. ఐగుప్తులో నవ్వు మాయమవుతుంది. అప్పటికి నా బిడ్డలు ఓను ఆలయ ప్రాంగణంలో విద్యా భ్యాసానికి సూర్యోదయం కాకముందే బయలు దేరుతారు" అని అంటుంటే, ఆసెనతు తల పైకెత్తి దగ్గరగా వచ్చి జప్నత్ప కళ్ళలోకి చూసింది. జప్నత్ప కూడా అలానే చూస్తుంటే ఆసెనతులో ఏదో క్రొత్త భావన గమనించాడు.

"మృదువుగా ఆమె చుబుకాన్ని వ్రేలితో పైకెత్తి ఏమిటి?" అని అడిగాడు.

"రఫియా" అంది మృదువుగా.

"ఎవరూ?" అన్నాడు జప్నత్ప.

"పోతీఫరుగారి భార్య!" అలా అన్నప్పుడు ఆసెనతుకు ఆమె అంటే ఎంత ప్రేమ ఉందో అర్థమయ్యింది. "ఆమె పేరు రఫియానా...?" అని, "ఆమె ఇప్పుడు ఎందుకు జ్ఞప్తికి వచ్చింది" అన్నాడు గోముగా.

"ఆమె స్త్రీలలోనే అందమైనది. అయితే స్త్రీల అందాన్ని మించిన ఈ అందగాడిని ఆశించడంలో ఆమె తప్పేమిటి? ఏదేమైనా ఆమె ఏదో విధంగా నాకిచ్చిన బహుమానమే... జప్నత్పనేహు..." అంది. ప్రతిరోజు దేశంలోని అన్ని పట్ట ణాల నుండి ధాన్య సేకరణ, భద్రత మొదలైన విషయాలు మెంఫిస్ పట్టణంలోని జప్నత్పనేహుకు వార్తలు వస్తున్నాయి.

**(సశేషం)**

**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపించాలంటే క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్



# నా చిత్తానుసారుడు

(దావీదు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

కొంతసేపైన తర్వాత అందరూ ఊరిలోనికి వచ్చారు. దావీదు అబీగయిలు వద్దకు వచ్చాడు. గతరాత్రి నుండి హెబ్రోను పట్టణమంతా ఇశ్రాయేలు జనాంగంలోని వివిధ గోత్రాల పెద్దలతో నిండిపోయింది. మొదట వారి వారి స్వస్థలాలలో అబ్నేరు హత్య వార్త వినినప్పుడు అందరూ దావీదును గురించి చెడుగా అనుకున్నారు. హెబ్రోను వచ్చిన తర్వాత దావీదు దుఃఖం చూసి దావీదును అలా అనుకున్నందుకు నొచ్చుకున్నారు. ఇప్పుడు అందరికి అబ్నేరు వార్తకంటే దావీదు దుఃఖమును గూర్చిన వార్త ఆసక్తి కలిగించింది.

అబ్నేరు మరణించిన నాటినుండి దావీదు ఏమి తినలేదని తెలిసికొని వారు వారిలో ముఖ్యులైన ఇశ్రాయేలు వారు దావీదును భోజనం చెయ్యమనినప్పుడు...

"సూర్యుడస్తమించక మునుపు ఆహారమేమైనను నేను రుచిచూచిన యెడల దేవుడు నాకు గొప్ప అపాయము కలుగచేయుగాక!" అన్నాడు.

రాత్రయిన తర్వాత రాజు జనులందరిని ఒక్కచోట కూర్చి "నేటి దినమున పడిపోయిన వాడు ఇశ్రాయేలు వారిలో ప్రధానుడనియు. పెద్దలలో ఒకడనియు మీకు తెలిసేయున్నది!" అని నీరసించిపోయాడు. తగ్గు స్వరంతో "పట్టాభిషేకము నొందిన వాడనైన నేను నేడు చాలా బలహీనుడనైతిని. సెరూయా కుమారుడైన ఈ మనుష్యుడు చాలా బలముగలవాడు. అతడు జరిగించిన దుష్క్రియను బట్టి యెహోవా కీడుచేసిన వానికి ప్రతికీడు చేయునుగాక!" అని లోపలకి వెళ్ళిపోయాడు.

ప్రజలందరూ వారి వారి గ్రామాలకు తరలిపోయారు. సెరూయా కుమారులు బేత్లెహేమునకు బయలుదేరారు.

ఊహ తెలిసిన నాటినుండి ఇంత చిన్న ఇంటిలో ఏనాడు జీవించలేదు. తన తండ్రి పుట్టుకతోనే ధనవంతుడు. తర్వాత ఇశ్రాయేలునకు మొదటి రాజయ్యాడు. రాజైన తర్వాత ఎంతో పెద్ద మహాలులో విశాలమైన గదులు, దాసదాసీలతో వింజామరలు వీచే పనికత్తెలు ఎంతో సుఖంగా జరిగిపోయే భవంతిలో నుండి ఇప్పుడు ఈ చిన్న అడవిలో పాత భవంతిలో గాలి సరిగా వీచని చోట, పరుపులు కూడా లేవు రాత్రింబవళ్ళు నిద్రకు కొరవ, నిద్రపోదామంటే రాత్రి పగలు ఒకటే ఆలోచన. తన తండ్రి అన్నలు చనిపోయారు. తానొక్కడే మిగిలాడు. తన బ్రతుకు కూడా అబ్నేరు దయా దాక్షిణ్యాల మీదనే. పేరుకు రాజే కాని నిజానికి రాజు అబ్నేరు. అబ్నేరు సైన్యాధిపతి మాత్రమే కాక తనకు చిన్నాయన వరుసయ్యే దగ్గరి చుట్టము.

తన పిన్ని రిస్పాతో సంబంధం ఉందని విన్నప్పటి నుండి అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. అబ్నేరు ఎంత వయస్సున్నవాడైనా శరీర సంబంధం పెట్టుకోవాలంటే రిస్పాతోనే కావాలని లేదు. మరణించిన రాజు యొక్క స్త్రీలు ఎవరి పంచన చేరతారో వారే రాజుతో సమానమన్న నానుడి. కనుక తన తండ్రి ఉపపత్నితో ఉండటంలో అబ్నేరు ఉద్దేశం ఏమిటో ఇష్బోషెతుకు అర్ధం కాలేదు.

తాను ఈ విషయం ఎంతో సౌమ్యంగా అబ్నేరుతో ప్రస్తావిస్తే రౌద్రుడై పోయాడు. ఇశ్రాయేలీయుల పదిగోత్రముల వారిని దావీదు తట్టు తిప్పుతానని చెప్పి వెళ్ళాడు. బహుశా దావీదు దగ్గరకు వెళ్ళి సంధి కుదుర్చుకొని వస్తాడు. అబ్నేరు ఉన్నంత కాలం తన ప్రాణమునకు ఏ అపాయము రాదు అని నిశ్చలంగా పండుకున్నాడు ఇష్బోషెతు.

ఉదయాన్నే నిద్రలేచేటప్పటికే తానున్న ప్రదేశమంతా నిశ్శబ్దంగా అనిపించింది.

"సిత్రూ, సిత్రూ" అని పిలిచాడు. ఇరవై సంవత్సరాల సిత్రూ వచ్చి వంగి నుల్చున్నాడు.

"అబ్నేరు వచ్చాడా?" అని అడిగాడు ఇష్బోషేతు.

సిత్రూ మాట్లాడలేదు.

"సిత్రూ" అని పిలిచాడు. మరలా వంగాడు.

"అబ్నేరు వచ్చాడా?" అన్నాడు విసుకుగా.

"పెద్దయ్యగారు చనిపోయారు" అన్నాడు వణుకు తున్నట్లుగా. మహనయీములో అబ్నేరును పెద్దయ్యగారు అంటారు. ఇష్బోషెతును రాజు అంటారు.

"నేనడిగేది అబ్నేరు విషయం" అన్నాడు ఇష్బోషెతు.

సిత్రూ దగ్గరగా వచ్చి రహస్యం చెబుతున్నట్లుగా "పెద్దయ్యగారిని నిన్న హెబ్రోనులో యోవాబు, అబీషై కలిసి చంపారంట" అన్నాడు.

ఇష్బోషెతు కొంచెంసేపు ఏమి మాట్లడలేదు తాను వింటున్నది నిజమో, అబద్దమో. యోవాబు, అబీషై ఇద్దరు కలసినా కత్తిపోరులో అబ్నేరును గెలువలేరు. మరలా మెదడు పని చేయ్యటం మానివేసింది. ఎటు చూస్తున్నాడో సిత్రూకి అర్థము కాలేదు.

"దావీదు...." అన్నాడు.

"దావీదు మహారాజుకి ఈ సంగతులేవి తెలియవయ్య. ఆయన కూడా పాడె వెంబడి ఏడుస్తూ నడిచాడంట. అసలు పెద్దయ్య మిమ్మల్ని మహనయీము తీసికొని రాకుండా దావీదుగారి దగ్గరకు హెబ్రోను తీసుకొని పోయివుంటే ఆ మహారాజు మిమ్ములను చేరదీసేవారు, అబ్నేరు దావీదురాజు సైన్యాధిపతి అయివుండేవాడు. ఈ మధ్యకాలంలో ఇన్ని యుద్ధాలు, ఇంత జననష్టం జరిగియుండేది కాదు" అన్నాడు.

"అయితే ఇప్పుడు నన్ను దావీదు దగ్గరకి వెళ్ళ మంటావా?" అన్నాడు అమాయకంగా.

"పది సంవత్సరాలు పల్తీయేలుకు కాపురం చేసిన మీ అక్కగారిని క్షమించి రాజనగరుకు పిలిపించుకొనినవాడు మిమ్ములను మాత్రం ఎందుకు దూరపరుస్తాడు. అందునా మీరు యోనాతానుకి స్వయాన తమ్ముడు గదా" అన్నాడు.

ఇష్బోషెతు ఆలోచిస్తూ అటు చూసాడు. కిటికి ప్రక్కగా ఎవరో కదలిన శబ్దం. సిత్రూ ఆ ప్రక్క కిటికి అవతల ఎవరో చూడు అన్నాడు. సిత్రూ వెళ్ళి తిరిగి వచ్చాడు.

"రిమ్మోను కుమారుడు పశ్చిమ దేశ సైన్యాధిపతి రేకాబు" అన్నాడు.

ఆ సంగతి అంతగా పట్టించుకోకుండా "ఈ సంగతి ఇశ్రాయేలీయులందరు వినియుంటారు కదా!" అన్నాడు.

"అబ్నేరు అంటేనే ఇశ్రాయేలీయులు. అబ్నేరు మరణవార్త ప్రయాణించినంత వేగంగా ఏ కబురు ప్రయాణం చెయ్యదు" అన్నాడు.

సిత్రూ చెప్పిన విషయాలు ఆలోచిస్తూ బయటకు వచ్చాడు ఇష్బోషెతు. రేకాబు అన్న బయానా కనిపించి వందనం చేసాడు. దూరంలో అత్తిచెట్టు క్రింద ధాన్యం మూటలు కట్టిస్తున్న రేకాబు వైపుగా వెళ్ళటం చూసాడు. తన భవిష్యత్తును గురించి ఒక నిర్ణయం తీసికోవాల్సిసిన అవసరం ఎంతో ఉన్నది.

మధ్యాహ్నం భోజనం ఎవరూ తయారు చేసినట్లుగా కూడా లేదు. సిత్రూ భోజనం తీసికొని వచ్చాడు. "ఈ రోజు భోజనపు బల్ల యొద్దకు ఎవరూ రాలేదు" అన్నాడు.

తనకి కూడా భోజనం చెయ్యాలని అనిపించక పోయినా సిత్రూ తీసికొని వచ్చినందుకైనా భోజనం చెయ్యాలి అనుకున్నాడు.

"రాజా, నేను హెబ్రోను వెళ్ళి వచ్చేదా?" అన్నాడు చిన్నగా.

"కాదు, అక్కడ పరిస్థితి స్వయంగా చూసి వచ్చిన తర్వాత తమరు ఏమి చెయ్యవలసింది ఆలోచించుకోవచ్చు" అన్నాడు.

ఇష్బోషెతుకు సిత్రూ మీద జాలి కలిగింది. తనకు ఆప్తుడుగా మిగిలిపోయిన సిత్రూ లేకుండా ఒక్క నిమిషమైనా ఉండగలడా? అనుకున్నాడు. నిజానికి సిత్రూకి కూడా తనను వదలి వెళ్లాలని యుండదు.

"సరే" అన్నాడు ముక్తసరిగా.


"రేపు ఈ వేళకి తిరిగి వస్తానయ్యా" అన్నాడు తన ప్రయాణమును రూఢి పరచుకోవాలని.

"గుఱ్ఱము మీదనా?" అన్నాడు.

"ఔను" అని బయటకు నడిచాడు. ఇద్దరు పనివారు ఇష్బోషెతు కొరకు లోనికి వచ్చారు. వచ్చిన వారితో ఇష్బో షెతు కొంచెంసేపు మాట్లాడి పంపించాడు. **(సశేషం)**



# 'హృదయ స్పందన'



మన గుండె నిరంతరం ఎలా కొట్టుకుంటూ ఉంటుందో, మన హృదయం కూడా అలానే ప్రతి విషయంలో స్పంది స్తూనే ఉంటుంది. హృదయం అనగానే చాలామంది గుండె చూపిస్తారు. నిజానికి గుండె వేరు, హృదయం వేరు. హృదయం అంటే మన ఆలోచనే. మన ఆలోచనని ఎదుటి వారికి చూపించలేము కాబట్టి గుండెని చూపిస్తారు. అందుకే హృదయానికి గుండె ఆకారాన్ని పెట్టారు. మనుష్యులకి అర్ధ మవ్వాలనేమో దేవుడు కూడా ***"రాతి గుండె మీలో నుండి తీసి వేసి మాంసపు గుండెను మీకిచ్చెదను"*** (యెహెజ్కేలు 36:26) అని మనుష్యుల హృదయం గురించి చెప్పాడు. శరీరానికి గుండె ఎలాగో, ఆత్మకి హృదయం అలాంటిది. మన గుండెకి జబ్బు చేస్తే శరీరం ఎలా బలహీనపడుతుందో, హృదయం చెడిపోతే ఆత్మ కూడా బలహీనమవుతుంది. మన శరీరంలో ప్రవహించే చెడు రక్తాన్ని గుండె ఎలా శుద్ధి చేసి మంచి రక్తంగా మారుస్తుందో, మన హృదయంలో పుట్టే చెడు ఆలోచనలను గురించి మన ఆత్మ మనల్ని హెచ్చరిస్తుంది. దానినే 'మనస్సాక్షి' అంటాము. ఈ మనస్సాక్షి అనేది మనకు ధర్మశాస్త్రములాంటిదని రోమా 2:11-16లో వ్రాయబడిన ప్రకారం మనం చేసే చెడు క్రియలనుబట్టి మనస్సాక్షి మన హృదయాన్ని గద్దిస్తుంటుంది. మన కళ్ళకు కనబడేదానిని బట్టి, మన చెవులకు వినబడే దానినిబట్టి మన హృదయం మంచిగానో, చెడుగానో స్పందిస్తుంది. హృదయ స్పందనని మనం బయటకు తెలియచేయకుండా ఉండగలమేమోగాని, హృదయాన్ని స్పందించకుండా మాత్రం చేయలేము. దేవుడు మన హృదయాన్ని చూస్తాడనేది ఈ స్పందన విషయంలోనే. పొరుగు వాని విషయంలో హృదయం ఎలా స్పందిస్తుంది అనేదాన్నిబట్టి దేవునితో మన సంబంధం ఉంటుంది. లాజరు ధనవంతుడు సన్నివేశంలో తన పొరుగు వాడైన లాజరుపట్ల ధనవంతుని హృదయం ఎలా స్పందిం చిందో, దానినిబట్టి అతనికి తీర్పు తీర్చబడింది. అతని ఇంటి వాకిట పడియున్న లాజరుపట్ల జాలి, దయ చూపని అతని హృదయ స్పందన ధనవంతుడు నరకంలో అల్లాడటానికి కారణ మయ్యింది. మంచి సమరయుని సంఘటనలో దొంగల చేత చిక్కి, కొట్టబడి, కొనప్రాణంతో త్రోవ ప్రక్కన పడియున్న వానిని యాజకుడు, లేవీయుడు, సమరయుడు చూచినప్పుడు వారి హృదయం ఎలా స్పందించిందో మనకు తెలుసు. నిన్ను వలె నీ పొరుగు వాని ప్రేమించు అన్న ఆజ్ఞను పాటించాల్సిన ధనవంతులైన యాజకుడు, లేవీయుడు ఆపదలో ఉన్న వానిని చూచినప్పుడు వారి హృదయంలో జాలి, దయ అనే స్పందన కలుగలేదు. సమరయుడు పేదవాడైనప్పటికీ ఆపదలో ఉన్న వానిని చూచి వానికి జాలి కలిగింది. అతని హృదయం స్పందించిన దానినిబట్టి అతను ఒక్కక్షణం కూడా ఆలోచించకుండా అతన్ని కాపాడాడు. ఇలాంటి హృదయ స్పందనే దేవుడు కోరుకొనేది. చర్చికి వెళ్ళే, బైబిలు చదివే, ప్రార్థన చేసే హృదయ స్పందన మనకు ఉండి, పొరుగు వానిని ఆపదలో ఆదుకొనే హృదయ స్పందన లేకపోతే దేవునిపట్ల మనకున్న హృదయ స్పందన అబద్ధం అవుతుంది. దేవునిపట్ల మన హృదయ స్పందన దేవున్ని ప్రేమించేదిగా కాక, స్వార్ధంతో కూడినది అవుతుంది. ***"ఎవడైనను-నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు"*** (1యోహాను 4:20). మరి మీ పొరుగు వారిపట్ల మీ **'హృదయ స్పందన'** ఎలా ఉంది?

ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు
**9 4 4 0 2 1 7 7 2 6**

# నూతన స్వభావము

**"నూతన స్వభావము మీకు కలుగజేసెదను. రాతిగుండె మీలో నుండి తీసివేసి మాంసపుగుండెను మీకిచ్చెదను" (యెహెజ్కేలు 36:26).** ఈ భూమి మీద ఇప్పటి వరకు కోటానుకోట్ల మంది మనుష్యులు పుట్టారు, చనిపోయారు. భూమి మీద పుట్టిన ఒక్క మనిషి యొక్క వేలిముద్రలు ఒక్కలా ఉండవు. అలాగే అనేక రకాలైన స్వభావాలు కలిగిన మనుష్యులు మన చుట్టూ ఉంటారు. కొంతమంది మృదు స్వభావముతో ఉంటారు. వారు ఇతరులపట్ల జాలి, దయ చూపిస్తుంటారు. కొంతమంది కఠినమైన స్వభావం కలిగిన మనుష్యులు మనకి కనబడుతుంటారు. వారికున్న గర్వము, అహంకారము వలన వాళ్ళలో ప్రేమ, జాలి, దయ మచ్చుకైనా కనబడవు. అలాంటి వారు మనకి కనబడినప్పుడు మనం ఆశ్చర్యపోతుంటాము. ఏంటి కొంచెమైనా కనికరం లేకుండా ఉన్నారన్నట్లు, వాళ్ళకి రాతిగుండె ఉన్నట్లు ప్రవర్తిస్తుంటారు. ఎదుటివాళ్ళు ఎన్ని కష్టాలు పడుతున్నా, బాధలు అనుభవిస్తున్నా కనీసం చీమకుట్టినట్లు కూడా అనిపించకపోగా ఎదుటివారు పడే బాధలు, కష్టాలు చూచి సంతోషించేవాళ్ళు ఉంటారు. అలాంటి వాళ్ళలో మానవత్వం మచ్చుకైనా కనిపించదు. వారు అలా తయారవ్వటానికి వాళ్ళు పెరిగిన వాతావరణం, కుటుంబ పరిస్థితులు స్నేహితులు, అలవాట్లే కారణం. వాళ్ళే కాదు మనం కూడా ఒక్కోసారి మనకి గిట్టని వాళ్ళపట్ల కొంత కఠినంగా ప్రవర్తిస్తుంటాము. దేవుడు లేని వాళ్ళ జీవితాలలో జాలి, దయ, కరుణలాంటి వాటికి ఆస్కారం ఉండదు. స్వార్థము మనుష్యుల జీవితాలను కఠినం చేస్తుంది. జీవితంలో రాతిగుండె కలిగి ఉన్నట్లు ప్రవర్తించే అనుభవం మనకి కూడా వస్తుంది. మనం కూడా ఒక్కోసారి మన స్వభావం మార్చుకోవాలి అనుకుంటాం, కాని అది మన వల్ల కాదు. మనలో ఉన్న శరీర సంబంధమైన స్వభావం మనల్ని అంత త్వరగా మారనివ్వదు. మనం దేవున్ని అడిగితే దేవుడు తప్పకుండా మన స్వభావాన్ని మార్చగలడు. దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు కాబట్టి, మనకున్న కఠినమైన రాతిగుండెను తీసివేసి, మృదు స్వభావముగల ఆత్మ సంబంధమైన స్వభావము మనకు ఇస్తాడు. ***"దేవుని ఆత్మ మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మ స్వభావముగలవారే గాని శరీర స్వభావము గలవారు కారు"*** (రోమా 8:9). దేవుడు మనకు ఆత్మ సంబంధమైన నూతన స్వభావము ఇవ్వాలంటే మనం దేవుని దగ్గరకు రావాలి. మనం దేవుని దగ్గరకు రానంత వరకు మన స్వభావం మారదు. మన స్వభావం మార్చుకోకపోతే దాని పర్యవసానం మనమే అనుభవించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ నూతన సంవత్సరంలో నీవు కఠినమైన రాతిగుండెగల శరీర స్వభావము నుండి దేవుడు అనుగ్రహించే ఆత్మ సంబంధమైన స్వభావములోనికి మారాలని కోరుకుంటే నేడే దేవుని యొద్దకు వచ్చి హృదయపూర్వకంగా దేవున్ని అడగాలి. అప్పుడు దేవుడు నీకు నూతన స్వభావము దయచేస్తాడు. మనం దేవుని యొద్దకు రానంత వరకు మనకు నూతన స్వభావము రాదు. ఈ నూతన సంవత్సరములో నూతన స్వభావము పొందటానికి నీవు సిద్ధమా? మీ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# సృష్టికర్త

దేవుడు చేసిన సృష్టిని చూసి ఆనందించని మానవ హృదయం ఉండదు. అంత అందమైన సృష్టిని దేవుడు ఎవరి కొరకు చేసి ఉండవచ్చు? నిస్సంకోచంగా మనిషి కొరకే. దేవుని అద్భుత సృష్టియైన మానవుని మనుగడ కొరకు, మరియు ఆ మానవుడు దేవుని యొక్క శక్తి సామర్థ్యాలను, అపరిమిత జ్ఞానమును గ్రహించు నిమిత్తమే ఈ సృష్టి నిర్మింపబడింది.

*“ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్య శక్తియు, దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింప బడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి” రోమా 1:20*

దేవుడు తన సృష్టిలో భాగంగా మొదట చేసింది వెలుగు. విశ్వంలో ఉన్న ఈ వెలుగు భూమి మీదకు పంపబడి, నియంత్రిపబడుటకు దేవుడు సూర్యున్ని చేశాడు.

“దేవుడు పగటిని ఏలుటకు పెద్దజ్యోతిని...” (ఆది 1:16) భూమి మీదకు వెలుగు సూర్యుని నుండి వస్తుందని ఆధునిక విజ్ఞాన శాస్త్రం చెప్తున్నది. విశ్వంలో వెలుగునిచ్చే అనేక రకాల నక్షత్రాలు ఉన్నాయి. అందుకే సూర్యుడు లేనప్పుడు అంటే రాత్రి సమయాలలో మనం కొంత వెలుగును/ కాంతిని చూస్తుంటాం. దానిని వెన్నెల అంటాం. నక్షత్రాలను కూడా చూడగలుగుతుంటాం.

భూమి మీద వెలుగును నియంత్రించుటకు దేవుడు చేసిన సూర్యుని గురించి, అది ఇచ్చే వెలుగు గురించి కొన్ని ఆసక్తికరమైన అంశాలను తెలుసుకుందాం.

సూర్యునికి భూమికి గల దూరం 15కోట్ల కి.మీ. 15 కోట్ల కి.మీ దూరాన్ని చేరాలి అంటే 97కి.మీ/అవర్ వేగంతో వెళ్ళే వాహనంలోనే 170 సం॥లు పడుతుంది. అంత దూరాన్ని కేవలం 500 సెకండ్లలో సూర్యుని నుండి వెలువడే కాంతి (వెలుగు ) చేరుతుంది.

కాంతి $3\times10^8$ మీ/సె వేగంతో ప్రయాణిస్తుంది. ఫలితంగా కేలం 8 నిమిషాల 20 సెకన్లలోనే సూర్యుని నుండి వెలువడిన కాంతి భూమిని చేరుతుంది.

సూర్యుని ఉపరితలంపై ఉష్ణోగ్రత 5,500 డిగ్రీల సెల్సియస్. సూర్యుని మధ్య భాగంలో ఉష్ణోగ్రత 1,36,00,000 డిగ్రీల సెల్సియస్. ఒక సెకనులో సూర్యునిలో విడుదలయ్యే శక్తి ఈ ప్రపంచం మొత్తానికి 1000 సం॥లకు సరిపోతుంది. సూర్యుడు విడుదల చేసే శక్తిలో కేవలం 1/10,000 వంతు మాత్రమే భూమిని చేరుతుంది.

భూమిని భూమి మీద వాతవరణాన్ని, జీవరాశుల్ని ఇంతగా ప్రభావితం చేయగల వెలుగును దానిని నియంత్రిం చుటకు సూర్యున్ని సృజించి, దానికొక కట్టడను నియమిం చిన దేవున్ని, ఆయన మన కొరకు చేసిన అద్భుతమైన సృష్టి కొరకు అనునిత్యం ఆయనను స్తుతించాలి.

తల్లిదండ్రులు తమ పిల్లలకు కావలసినవన్నీ తమ పరిధిలో ఉన్నవన్నీ సమకూరుస్తారు కదా! పరమ తండ్రియైన దేవుడు కూడ మానవుల మనుగడకు ఏమి అవసరం, ఏ ఏ పరిమాణాలలో అవసరమో అన్నీ ముందుగా సృష్టించి ఆ తరువాతనే మనుష్యులను సృజించాడు.

దేవుడు మానవుల పట్ల ఒక ప్రత్యేకమైన శ్రద్ధ కలిగి ఉన్నాడు. దేవుడు మన పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ప్రేమకు కృతజ్ఞతగా మనమేమి ఇవ్వగలం? ఏమి ఇచ్చినా ఆయన ప్రేమతో అది సరితూగుతుందా? సరిపోల్చలేని ఆ ప్రేమను నిత్యము స్తుతించడం ద్వారా అనునిత్యం ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తూ ఆయనకు కృతజ్ఞత చూపుదాం.

సాక్ష్యము

# చూచుచున్న దేవుడు

యేసుప్రభువు **'మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల'** అని విశ్వాస పరిమాణాన్ని గురించి చెప్పాడు. వెదకినా కనబడనంత చిన్న గింజయైన ఆవగింజతో విశ్వాసాన్ని పోల్చి, అంత తక్కువ విశ్వాసంతో కొండలను తొలగించవచ్చని చెప్పాడు. కంబళిచెట్టుని చూచి నీవు వ్రేళ్ళతో సహా పెల్లగింపబడి సముద్రంలో నాటబడమని చెప్తే అది మీ మాటకు లోబడుతుందని చెప్పాడు. అంటే కంటికి కనిపించని ఆవగింజంత విశ్వాసంతో ఇన్ని అద్భుతాలు చేయగలిగితే మరి యేసుప్రభువును నమ్మే క్రైస్తవులు ఎందుకు తమ జీవితాలను భారంగా ఈడ్చు కుంటున్నారు? అంటే వారికి కంటికి కనిపించని ఆవ గింజంత విశ్వాసం కూడా లేదనేగా అర్థము. మన అనుదిన జీవితంలో దేవునికి ఎంత ప్రాధాన్యత ఉందనే దానినిబట్టి మన విశ్వాసం ఆధారపడి ఉంటుంది. చాలామంది దేవుడున్నాడని నమ్ముతారుకానీ, వారి అవసరాలకు దేవునిపై ఆధారపడరు. దేవుడు మన అవసరాలు తీరుస్తాడన్న విశ్వాసం లేనివారు దేవుడు ఉన్నాడని ఎలా అనుకుంటారు? దేవుడున్నాడని హృదయ పూర్వకంగా నమ్మితే, ఆయన చూస్తున్నాడని నమ్మాలి. అప్పుడే మనం ధైర్యంగా ఉండగలం. చూచుచున్న దేవుడు ఆయన యందు విశ్వాసముంచిన వారికి తగిన ప్రతి ఫలం తప్పకుండా దయచేస్తాడు. చూచుచున్న దేవుడు మన విశ్వాసాన్నిబట్టి కొండంత సమస్యలను తొలగిస్తాడు.

నా జీవితంలో దేవుడు కొండంత సమస్యలను ఎన్నిటినో తొలగించాడు. ఇతరుల దృష్టిలో డబ్బుంటే తప్ప సాధించుకోలేని వాటిని నేను దేవునితో సాధించుకో గలిగాను. నాకు కష్టం కలిగిన ప్రతిసారీ నా భావన ఒక్కటే **'దేవుడు చూస్తున్నాడు'** అని. ముఖ్యంగా ఆర్థిక పరమైన ఇబ్బందులలో దేవుడు ఏం చేస్తాడా? అని దేవుని నుండి సహాయం కొరకే ఎదురు చూశానే తప్ప అప్పులు చేయడానికి అలవాటు పడలేదు. విలాసవంత మైన జీవితం జీవించడానికి నేను వ్యతిరేకం. నాకు అది కావాలని, ఇది కావాలని నేను దేవున్ని ఎప్పుడూ అడగలేదు. నాకు ఏది అవసరమో అది దేవుడిస్తాడని విశ్వాసం. నేను దేవుని పని ఏం చేసినా అది డబ్బుతో సంబంధంలేనిదే చేస్తాను. ఒకవేళ నేను చేసే దేవుని పనికి డబ్బు ఖచ్చితంగా అవసరమైతే అందుకు దేవుని మీద ఆధారపడతానే తప్ప మనుష్యుల మీద ఆధార పడను. నేను దేవుని పని ఏది చేసినా ఎప్పుడూ డబ్బు ఆశించలేదు. కుటుంబ పోషణ కోసం నేను ఉద్యోగమో, వ్యాపారమో చేస్తూ డబ్బు ఎక్కువై డబ్బు ఆశించకపోవడం కాదుగానీ, నేను చేసే దేవుని పని ద్వారా ఆదాయం పొందకూడదని నిర్ణయం తీసుకున్నాను. ఎందుకంటే నేను దేవుని పని తప్ప ఇంకేమి చేయకూడదు, కేవలం దేవుని ద్వారా మాత్రమే పోషింపబడాలి అని దేవునితో ఒప్పందం చేసుకున్నప్పుడు నేను దేవుని నుండి ఆశించింది కేవలం ఆహారం మాత్రమే.

ఆకాశ పక్షులను చూడుడి, అవి విత్తవు, కోయవు, కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని 'పోషించుచున్నాడు' మీరు వాటి కంటే బహు శ్రేష్ఠులు కారా? అని చెప్పిన దేవుడు నా కుటుంబాన్ని ఎందుకు పోషించడు? అదే నా ధైర్యం. అందుకే దేవుని పనిలో నేను ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కాని ఎవరి నుండి డబ్బు ఆశించలేదు. నా ప్రతి అవసరానికి దేవుని మీద ఆధారపడి జీవించాలనుకున్నా. డబ్బు సంపాదించే తెలివితేటలు లేకనో, కనీసం కూలి పని చేసుకొనే శక్తి లేకనో దేవునిపై ఆధారపడలేదు కానీ, దేవుడు నాకిచ్చిన తెలివితేటలు, ఆరోగ్యము దేవుని పనికే వినియోగించాలని నా కోరిక. నేను 'లా' డిగ్రీ పూర్తి చేశాక బార్‌కౌన్సిల్లో రిజిస్టర్ కూడా చేసుకోలేదు. నా స్నేహితులతో ఏదైనా కేసు విషయం మాట్లాడేటప్పుడు, వాళ్ళు అనేవారు 'నువ్వెందుకు ప్రాక్టీస్ చేయకూడదు, బాగా క్లిక్ అవుతావు కదా' అని. నా కమిట్‌మెంట్ వేరు అని వాళ్ళకి తెలీదు కదా! లాయర్ వృత్తిలో వాళ్ళంతా లక్షలు సంపాదించారు. వాళ్ళలా నేను కూడా సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ దేవుడు నన్ను ఆ వైపు వెళ్ళనీయలేదు.

మా తాతయ్య, నాన్నమ్మలకు 12 మంది పిల్లలున్న ప్పటికీ, వారి ఉద్యోగాలకు రాజీనామా చేసి దేవుని పని చేశారు. వారితో పోల్చుకుంటే ముగ్గురు పిల్లలున్న నేను చేసే దేవుని పని తక్కువగానే అనిపిస్తుంది. 2003లో దేవుని పనికి కమిట్ అయినప్పటి నుండి ఇప్పటి వరకు దేవుడు నన్ను ఏ విషయంలో కూడా ఇబ్బంది పడనీయ లేదు. నా ఏకైక కుమారుడు తల్లి గర్భములో ఉన్నప్పుడే నా కుమారుడుని దేవునికి సమర్పించాను. నా కుమారుడు కూడా నాలాగా దేవుని పని చేయాలన్న భారం తప్ప ఇంక నాకు ఏ విషయంలో ఎలాంటి దిగులు, చింత లేవు. దేవుడు నన్ను ఇంతగా ఆశీర్వదించిన తర్వాత నేను ధనము ఆశిస్తే, ఆ ఆశీర్వాదము శాపంగా మారుతుంది.

1999లో నేను 'నిత్యజీవజలము' మాసపత్రిక ప్రారం భించి 2003 వరకు నడిపించాను, తర్వాత నాన్నగారికి అప్పగించాను. పత్రికకు పోస్టల్ కన్సెషన్ లేకపోవడం వలన పత్రిక పేరును 'హన్నాకృప'గా మార్చి రిజిస్టర్ చేయించి పోస్టల్ కన్సెషన్ పొంది, 2022 వరకు నడిపించాడు. తర్వాత పత్రిక బాధ్యతను నాకు అప్పగిం చాడు. అలాగే ఆయన వ్రాసిన క్రైస్తవ నవలల బాధ్యతను కూడా నాకు అప్పగించాడు. 2023 జూలై 3న నాన్న గారు మహిమ ప్రవేశం పొందిన తర్వాత ఇప్పటి వరకు నాలుగు పుస్తకాలు ప్రింట్ చేయించాను. ఇంకా ఏడు పుస్తకాలు ప్రింట్ చేయించాల్సి ఉంది. 2018 నుండి సండేస్కూల్ పిల్లలకి, టీచర్స్‌కి సంబంధించిన పుస్తకాలు ఇప్పటి వరకు 41 ప్రింట్ చేయించాను. నా కుమారుడు, నా చిన్న కుమార్తె సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ, వారి దశమభాగం ఇవ్వడం వలన ఇప్పటి వరకు పత్రిక నడప డానికి ఇబ్బంది లేకుండా ఉంది. నాన్నగారి పుస్తకాలు ప్రింట్ చేయించడానికి చాలా డబ్బు అవసరమ వుతుంది. 29-07-2023 జరిగే నాన్నగారి జ్ఞాపకార్థ కూటముకి ఆహ్వానించడానికి చీరాల బేర్ హాస్పిటల్ బాధ్యతలు నిర్వహిస్తున్న డా॥ చిక్కాల ఫ్రెడ్రిక్ నతనియేల్ గారి దగ్గరకు వెళ్ళినప్పుడు మేము అడగకుండానే నాన్నగారి జ్ఞాపకారం 'అపొస్తలుడు' ప్రింట్ చేయించాడు. 'అపొస్తలుడు' పుస్తకంతో పాటు 'మిక్కిలి సాత్వికుడు' కూడా రిలీజ్ చేయడం జరిగింది. మరుసటి సంవత్సరం నాన్నగారి ప్రథమ జ్ఞాపకార్థ కూటానికి 'నా చిత్తానుసారుడు', 'జప్నత్పనేహు' పుస్తకాలు ప్రింట్ చేయించాను. తర్వాత 'గోత్రకర్త', 'నా స్నేహితుడు' పుస్తకాలు ప్రింట్ చేయించ డానికి పూనుకున్నాను.

ఒకరోజు నేను ఆఫీసులో ఉండగా, నా కోసం ఎవరో వచ్చారని ఇంటి దగ్గర్నుండి కబురు వచ్చింది. నేను ఇంటికి వెళ్ళినప్పుడు బయట గేటు దగ్గర ఒకాయన నిలబడి ఉన్నాడు. నేను పలకరించగా, పుస్తకాలు వ్రాస్తారు కదా ఆయన కోసం వచ్చాను, యాకోబు జీవిత చరిత్ర పుస్తకం కావాలి అని అడిగాడు. నాన్నగారు చనిపోయిన విషయం చెప్పి, యాకోబు జీవితచరిత్ర 'గోత్రకర్త' పుస్తకము లేదండీ, ప్రింటింగ్ చేయించాలి అని చెప్పాను. నాన్నగారి పుస్తకాలు నా దగ్గర ఉన్నవన్నీ ఇచ్చాను. పుస్తకాలు ఎంత అని అడిగాడు. మొత్తం 1200/- అవుతాయి, 800/- ఇవ్వండి అని చెప్పాను. ఆయన జేబులో నుండి 500 రూపాయల నోట్ల కట్ట తీసి టేబుల్ మీద పెట్టాడు. నాకు అర్థం కాలేదు. మీకు కానుకగా ఇస్తున్నాను తీసుకోండి అని చెప్పాడు. అవి చూస్తే 50 వేలు ఉన్నాయి. అప్పుడు నేను ఆయనతో, ఈ డబ్బుతో నాన్నగారు రాసిన యాకోబు జీవిత చరిత్ర 'గోత్రకర్త' ప్రింటు చేయిస్తానని చెప్పాను.

2016లో SMS ద్వారా బైబిల్ క్విజ్ నిర్వహించాను. సుమారుగా 100 మంది క్విజ్‌లో పాల్గొనేవారు. 2017లో 'అనుదిన ధ్యానములు' వ్రాయడం ప్రారంభించి క్విజ్‌లో పాల్గొనే వారికి వాట్సాప్ ద్వారా పంపేవాడిని. మొదట్లో 120 వ్రాసి, వాటినే మరలా పంపేవాడిని. 2021కి మొత్తం 366 ధ్యానములు 30 లైన్లు వ్రాసి వెబ్‌సైట్‌లో పెట్టి ప్రతిరోజూ వాట్సాప్ ద్వారా అందరికి పంపేవాడిని. అనుదిన ధ్యానములు వారి ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చాలామంది ఫోన్, వాట్సాప్ ద్వారా చెప్పేవారు. చాలామంది బుక్ కావాలని అడిగే వారు. అసలు నాకు బుక్ ప్రింట్ చేయాలన్న ఆలోచన లేదు. అది ఖర్చుతో కూడుకున్నది.

2022 నవంబర్ 28న నెల్లూరు నుండి డా॥ సుష్మ ప్రశాంత్‌గారు వాట్సాప్‌లో ఒక మెసేజ్ పెట్టారు. అనుదిన ధ్యానములు బాగున్నాయండీ, బుక్ దొరుకుతుందా అని.

లేదండీ అని చెప్పాను. బుక్ చేయిస్తారా, నేను కొంత ఆర్థిక సహాయం చేస్తాను అన్నారు. ఇప్పుడు వద్దులేండీ, అవసర మైతే అడుగుతాను అని చెప్పాను. నాకు బుక్ చేయించడానికి మనసు రావడం లేదు. దేవుని చిత్తమైతే చూద్దాంలే అను కున్నాను. కానీ, ఒకరోజు డా॥ సుష్మగారు నా అకౌంట్‌లో డబ్బులు వేశారు. కాబట్టి, అనుదిన ధ్యానములు పుస్తకం ప్రింట్ చేయక తప్పదు. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. కాకపోతే మిగతా డబ్బు సమకూరాలి. సంవత్సరం తర్వాత పుస్తకం ప్రింట్ చేయడానికి సిద్ధం చేసి, డా॥ సుష్మాగారు ఇచ్చిన డబ్బులు తీసుకొని ట్రైన్‌లో విజయవాడ బయలుదేరాను. నా దగ్గరున్న డబ్బు సరిపోదు. పేపరు షాపు అతన్ని నెలకు కొంత డబ్బు ఇచ్చేలా రిక్వెస్ట్ చేసుకుందామనుకుంటున్నాను. ట్రైన్ తెనాలి దగ్గరకు వచ్చే టప్పుడు డా॥ సుష్మగారు ఫోన్ చేశారు. డైలీ డివోషన్ బుక్ ప్రింట్ కొరకు విజయవాడ వెళ్తున్నానని చెప్పాను. మరి డబ్బులెలా చేస్తున్నారు, ఎంత అవుతుందని అడిగారు. క్వాలిటీ పేపర్‌తో ప్రింట్ చేసి, హార్డ్‌బైండ్ చేయించాలంటే లక్ష పైనే అవుతుందని చెప్పాను. ఆమె ఫోన్ పెట్టేసి, నా అకౌంట్‌కి డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ నా వాట్సాప్‌లో పెట్టారు. అది చూసి నమ్మలేక పోయాను. **“ఏంటీ, ‘అనుదిన ధ్యానములు’ బుక్ ప్రింటింగ్ దేవుడు ఇంత ఈజీ చేసేస్తాడా?”** అని ఆశ్చర్యపోయాను. అనుదిన ధ్యానములు బుక్ ప్రింటింగ్ కోసం దేవుడు వారిని ఎన్నుకున్నందుకు దేవునికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. దేవుడు వారిని వారి కుటుంబాన్ని అత్యధికంగా ఆశీర్వదించును గాక! దేవుడు ఎవరినైతే ఆశీర్వదించాలనుకుంటాడో వారి ద్వారానే దేవుని కార్యాలు జరిగిస్తాడు అనడానికి ఇదే నిదర్శనం. వారు ‘హన్నాకృప’ మాస పత్రికలో పాలిభాగస్తురాలై ప్రతినెలా ఒక ఆర్టికల్ వ్రాస్తూ మాకు సహాయపడుతున్నందుకు వారికి నా హృదయ పూర్వక ధన్యవాదములు. వారి భర్తగారు డా॥ ప్రశాంత్‌గారు, కుమారులు సామ్యేల్, ఇమ్మానియేల్ కొరకు ప్రార్థించ వలసినదిగా పాఠకులందరిని కోరుతున్నాను. **“చూచుచున్న దేవుడు”** ఈ నూతన సంవత్సరంలో మిమ్మును, మీ కుటుంబమును దీవించి, ఆశీర్వదించును గాక! ఆమేన్!!

**(19వ పేజీ తరువాయి...)**

మన మాటలు హృదయాలను మార్చలేవు; దేవుని ఆత్మ మాత్రమే మార్చగలదు. అందుకే దేవుడు, ‘బలముచేత కాదు, శక్తిచేత కాదు, నా ఆత్మచేతనే’ (జెకర్యా 4:6) అని ప్రకటిం చాడు. యేసు ప్రభువు కూడా, ‘పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు సాక్షులుగా ఉందురు’ (అపొస్తలుల కార్యములు 1:8) అని వాగ్దానం చేశాడు. పరిశుద్ధాత్మ మన జీవితాలలో క్రీస్తును మహిమపరుస్తాడు; మన మాటలకు శక్తినిస్తాడు; మన సాక్ష్యాన్ని జీవంగా చేస్తాడు.

క్రీస్తు యొక్క ఇన్ఫ్లూయెన్సర్గా ఉండటం అంటే మనల్ని మనం ప్రాచుర్యం చేసుకోవడం కాదు, మనలో క్రీస్తు కనబడేలా జీవించడం. ప్రపంచం మన పేరును గుర్తించకపోయినా పరవాలేదు; మన ద్వారా క్రీస్తు పేరు మహిమపడితే చాలు. మన మాటలు కొద్దిగా ఉన్నా, మన జీవితం నిజంగా ఉంటే, అది అనేక హృదయాలను ప్రభావితం చేస్తుంది. అపొస్తలుడు పౌలు చెప్పిన మాటలు ప్రతి విశ్వాసికి ఆదర్శంగా నిలవాలి: “నేను క్రీస్తును అనుసరించునట్లు మీరు నన్ను అనుసరించుడి” (1 కొరింథీ 11:1).

ముగింపుగా, క్రీస్తు యొక్క ఇన్ఫ్లూయెన్సర్ అనేది ఒక హోదా కాదు అది ఒక జీవితం. క్రీస్తుతో నడిచే జీవితం, మార్పు పొందిన స్వభావం, సిలువ సువార్త ప్రకటన, త్యాగప్రేమ, నిత్య దృష్టి, పవిత్రాత్మ ఆధారిత జీవితం ఇవన్నీ కలిసినప్పుడు మన జీవితం ఒక జీవమైన సాక్ష్యంగా మారుతుంది. అప్పుడు మన గురించి కాదు, మన ద్వారా క్రీస్తు గురించి లోకం మాట్లాడుతుంది. అదే నిజమైన ప్రభావం, అదే క్రీస్తు ఇన్ఫ్లూయెన్సర్ జీవితం.


ఇందునిమిత్తం మనం అందరం నూతన సంవత్సరమందు క్రీస్తు యొక్క నిజమైన ఇన్ఫ్లూయెన్సర్ జీవితం జీవించాలిని కోరుతున్నాను.

–ఇట్లు **డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**

# బైబిల్ ప్రాముఖ్యత

6

టెలిస్కోపు కనిపెట్టబడకముందు కొన్ని వందల, వేల నక్షత్రాలు అనుకొనేవారు. అయితే ఈ మధ్యకాలంలోనే కొన్ని వేలలక్షల నక్షత్రాలున్నా యని, ఆ తర్వాత లెక్కపెట్టలేనన్ని కోట్ల కోట్ల నక్షత్రాలున్నాయని చెపుతున్నారు. అయితే ఆదికాండము 15:5వ వచనంలో యెహోవా దేవుడు అబ్రాహాముతో “నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుము అని చెప్పి, నీ సంతానము అలాగవునని చెప్పెను”. యిర్మియా 33:22లో యెహోవా యిర్మియాకు ప్రత్యక్షమై “ఆకాశ నక్షత్రములను లెక్కింపశక్యము కానట్టుగాను, సముద్రపు ఇసుక రేణువుల నెంచుట అసాధ్యమైనట్టుగాను...'' మనం చూస్తాము.



చాలాకాలం క్రితం వరకు విజ్ఞాన ప్రపంచమునకు నక్షత్రములు లెక్కకు మించినవని అవి కొన్ని వందల వేల గెలాక్సీలలో వందల వేలకు మించినవని తెలియదు. అయితే పరిశుద్ధ గ్రంథమునకు తెలుసు ఎందుకంటే దాని కర్త యెహోవా దేవుడు కనుక.

యోబు 38,39 అధ్యాయములలో యెహోవా దేవుడు యోబును అనేక ప్రశ్నలడుగుచు వాటిలో విద్యుత్ తరంగాలను గూర్చి మాట్లాడు చున్నాడు. రేడియోను గురించి యోబుకు తెలియదు అయితే యెహోవా దేవుడు “మెరుపులు బయలు వెళ్ళి.... చిత్తము ఉన్నామని నీతో చెప్పునట్లు నీవు వాటిని బయటకు రప్పింపగలవా? అని రేడియో తరంగములను గూర్చి మాట్లాడినట్లు బైబిల్లో లిఖించబడినది.

భూమిలో ప్రతి వంద అడుగుల లోతుకి ఒక డిగ్రీ వేడి పెరుగుతుంది. ఈ మధ్యకాలములో విజ్ఞానశాస్త్రము 50 మైళ్ళ లోతు తర్వాత తట్టుకోలేని వేడి పుడుతుంది అని చెపుతుంది. అయితే పరిశుద్ధ గ్రంథములో “భూమి నుండి ఆహారము పుట్టును. దాని లోపలి భాగము అగ్నిమయమై నట్లుండును” (యోబు 28:5) అని వ్రాయబడినది. అంత్యదినములలో ఇద్దరు దైవ సాక్షులను జయించిన అంత్యక్రీస్తు తన జయ చిహ్నాముగా మూడు దినములున్నర ఆ ఇద్దరి శవములను సమాధి చేయక సంత వీధులలో పడవేయగా ప్రజలకును, వంశములకును, ఆయాభాషలు మాటలాడు వారికిని, జనములకును సంబధించిన వారు ఆ మూడు దినములున్నర వారి శవములను చూచుచూ, అంటే భూనివాసులందరు చూస్తారని ఎలా? ఉపగ్రహముల ద్వారా, టి.విలలో చూస్తారని టెలివిజన్ యొక్క ఆవిర్భావాన్ని ముందుగానే ప్రవచింప బడినది.

ఇంతవరకు మనము చరిత్ర, విజ్ఞాన శాస్త్రములు వేదవాక్యము నిజమై నదిగా, నమ్మదగినదిగా చెప్పుట గమనించియున్నాము. ఇంకా, నెరవేరిన ప్రవచనాలు బైబిలును సత్యవేదంగా నిరూపించుట చూద్దాము. దానియేలు గ్రంథము 2వ అధ్యాయంలో కల్దీయుల రాజగు నెబుకద్నెజరునకు కలిగిన స్వప్నమును గమనిస్తే అందు ఒక బ్రహ్మాండమైన ప్రతిమ మహా ప్రకాశమును భయంకరమైన రూపమును గలదై కనిపించెను. దాని శిరస్సు మేలిమి బంగారుమయమై యుండెను. ఇది బబులోను రాజ్యమును సూచించుచున్నది. దాని రొమ్మును, భుజములును వెండివి. ఈ భాగము పర్షియా రాజ్యమును సూచించుచున్నది. ఈ ప్రతిమ ఉదరం, తొడలు ఇత్తడివి. ఈ భాగము గ్రీకు రాజ్యమును

సూచించుచున్నది. మోకాళ్ళు ఇనుపవియు, పాదములలో ఒకటి ఇనుపదియు, ఒకటి మట్టిదియు అయి ఉన్నవి. ఈ ఇనుప కాళ్ళు రోమా సామ్రాజ్యమును, రెండు పాదములు రోమా సామ్రాజ్యము రెండు భాగములుగా విడిపోవుటను సూచిస్తుంది. ఇదే అధ్యాయం 44వ వచనంలో "పరలోకరాజ్యమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును దానికెన్నటికిని నాశనము కలుగదు... అది యుగయుగముల వరకు నిలుచును" అన్న ప్రవచనము జరగబోవు దేవుని రాజ్య స్థాపనను సూచించుచున్నది.

అలాగే యెహెజ్కేలు 26:3-5 - క్రీస్తుకు పూర్వము 4,5 శతాబ్దము లలో తూరు పట్టణం చాలా గొప్పది. ఇక్కడి ప్రజలు సముద్ర వ్యాపారాలు చేసి విస్తారముగా ధనమార్జించిరి. చాలా ధన సంపాదన కల దేశము గనుక పట్టణం చుట్టూ ఒక గట్టి గోడ నిర్మించుకున్నారు. ఈ పట్టణంలో ఎంత ధనము ఉన్నదో అంత పాపభూయిష్టమైనది. అందుకే ప్రభువు వాక్కు యెహెజ్కేలు ద్వారా ప్రవచించబడినది ఏమనగా, "తూరు పట్టణమా, నేను నీకు విరోధినైతిని, సముద్రము దాని తరంగములను పొంగజేయు రీతిగా నేను అనేక జనములను నీ మీదికి రప్పించెదను. వారు వచ్చి తూరు యొక్క ప్రాకారములను, కోట గోడలను కూల్చి పడగొట్టెదరు. నేను దాని మీదనున్న మంటిని తుడిచి వేసెదను. దానిని వట్టి బండగా చేసెదను..." ఇంకా 12-14 వచనాలలో "వారు నీ ఐశ్వర్యమును దోచుకొందురు, నీ వర్తకమును అపహసించెదరు... నిన్ను వట్టి బండగా చేతును, వలలు పరచుకొనుటకు చోటగుదువు. నీవు ఇక కట్టబడకయుందువు". ఈ ప్రవచనము నెరవేరునట్లు నెబుకద్నెజరు తూరు యొక్క ప్రాకారములను, కోట గోడలను పడగొట్టి దానిని వశపరచుకున్నాడు. అయితే ఈలోపే ప్రజలు తమ ఐశ్వర్యమును, కలప, రాళ్ళు మొదలగు వాటిని తూరు పట్టణము నుండి ఒక కిలోమీటరు పడమరకు సముద్రములోనున్న ఎత్తైన ప్రదేశమునకు దాటవేసిరి. ఈ విధంగా ప్రవచన సగము నెరవేరింది. సరిగ్గా 200 సం॥లైన తర్వాత గ్రీసు దేశస్థుడైన అలెగ్జాండరు తూరు దేశమును లొంగిపొమ్మని కబురు పంపగా వారు దానికి అంగీకరించలేదు. అప్పుడు అలెగ్జాండరు సముద్రములోని ఆ ఎత్తైన ప్రాంతమునకు క్రొత్తగా ఒకదారి నిర్మించుకొని సైన్యముతో లోనికి ప్రవేశించి సమస్త ఆస్తులను, కలపను, రాళ్ళను సముద్రములో ముంచి వేసెను. ఇప్పుడు ప్రవచన నెరవేర్పుగా ధ్వంసము కాబడిన పట్టణము తిరిగి కట్టబడలేదు. మత్స్యకారులు ఆ శిథిల పట్టణము దగ్గర తమ వలలను ఆరవేసుకొనుచున్నారు.

తూరు పట్టణమునకు ఉత్తరమున మరియొక పురాతనమైన సీదోను అను పట్టణము ఉంది. యెహెజ్కేలు 28వ అధ్యాయములోని ప్రవచనము సీదోను పట్టణము పూర్తిగా నాశనమగునని లేదు. అయితే తెగులు, రక్తపాతము జరుగునని ప్రవచింపబడెను. అలాగే అనేకమార్లు ఈ పట్టణము నకు జరిగినను అది ఇప్పటికి నిలిచియున్నది.

యూదులను గురించిన ప్రవచనము ఇలా ఉంది "మీకు మేలు చేయుచూ మిమ్మును విస్తరింప జేయుటకు మీ దేవుడైన యెహోవా మీ యందు ఎలా సంతోషించెనో అట్లు మిమ్మును నశింపజేయుటకును మిమ్ము సంహరించుటకును యెహోవా సంతోషించును గనుక నీవు స్వాధీనపరచు కొనుటకు ప్రవేశించుచున్న దేశములో నుండి పెల్లగింపబడుదువు. దేశము యొక్క ఈ కొన మొదలుకొని ఆ కొన వరకును సమస్త జనములలోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును... ఆ జనములలో నీకు నెమ్మది కలు గదు. నీ అరికాలికి విశ్రాంతి కలుగదు" ద్వితీ.28:63-65. ఈ ప్రవచనం అస్సీరీయులు బబులోనుకు ఇశ్రాయేలీయులను చెరగొని పోబడుట ద్వారా, చివరిగా క్రీ॥శ॥ 70 సం॥లో రోమనుల ద్వారా యెరూషలేము పతనం కాబడినది. చరిత్రకారుడైన జోసెఫస్ ఏమంటాడంటే క్రీ॥శ॥ మొదటి శతాబ్దములో యూదులు లేని దేశము ప్రపంచములో ఏది లేదట.

**(సశేషం)**

# మదర్ తెరీసా

ఒకరోజు ఉదయాన్నే సెయింట్ మేరీస్ పూర్వ విద్యార్థిని అయిన సుభాషిణిదాస్ తలుపు తట్టి నిలుచుంది. మదర్ తెరీసా ఆశ్చర్యంతో ఆమెను చూసి పిల్లలకు చదువు చెప్పాలని, పేద రోగులను రక్షించమని ప్రోత్సహించేది. మదర్ తెరీసా స్థాపించిన క్రొత్త జీవితంలో తను కూడా పాలిభాగస్తురాలిగా కావాలని నిశ్చయించుకొని వచ్చినట్లు సుభాషిని చెప్పింది. మదర్ తెరీసా ఆమెను వారించి, ఆ కఠినమైన జీవితానికి నీవు సిద్ధపాటుగా వున్నావా అని అడిగింది. సుభాషిణి తను అంతా తెలుసుకుని ఎంత కష్టమైనా భరించి వుండి సేవ చేయుటకు నిశ్చయించు కున్నానని చెప్పింది. అయితే రెండు వారాల తరువాత మరలా ఆలోచించుకొని రమ్మని సుభాషిణిని పంపించింది మదర్ తెరీసా. మదర్ చెప్పిన రోజుకి సుభాషిణి వచ్చింది. ఆమె మొట్టమొదటిగా మదర్ తెరీసాతో పేదవారి సేవలో కొనసాగింది. సుభాషిణిలో మరో విశేషమేమంటే ఆమె నన్‌గా ప్రమాణము చేసేటప్పుడు మదర్ తెరీసా యొక్క మొట్టమొదటి పేరైన ఆగ్నెస్‌ను తనకు ఇష్టమైన పేరుగా స్వీకరించి సిస్టర్ ఆగ్నెస్ అయింది. ఈమె 9 ఏప్రిల్, 1997న చనిపోయినపుడు మదర్ తెరీసా అదే సంవత్సరం సెప్టెంబరు 5వ తేదీన మరణించారు. ఎంత చక్కని దేవుని ప్రణాళిక గదా వీరిద్దరి యెడల.

సుభాషిణి క్రీక్‌లేన్ ఇంటికి రావడము మదర్ తెరీసాకు ఎంతో ప్రాముఖ్యమైనది. ఆమె రాక దేవుని ఆశీర్వాదముగా భావించి తను సరైన మార్గమలోనే వెళ్తున్నట్లుగా మదర్ తెరీసా ధృవీకరించుకున్నారు. కొన్ని వారాల తర్వాత మరొక పూర్వ విద్యార్థిని మగ్దలేనా గోమ్స్ వచ్చి చేరింది. ఆమె సిస్టర్ గెట్రూడ్ అనే పేరు పెట్టుకుంది. సిస్టర్ ఆగ్నెస్ టీచర్ ట్రైనింగ్ కోర్సు మధ్యలో వదలి వచ్చినందున, ఆ కోర్సును పూర్తి చేయవలసిందిగా మదర్ తెరీసా కోరింది. మదర్ తెరీసా పాట్నాలో మెడికల్ ట్రైనింగ్ అయినపుడు ఒక డాక్టరు యొక్క ప్రాధాన్యం సేవలో ఎంతో వుంటుందని గ్రహించి సిస్టర్ గెట్రూడ్‌ను ఎం.బి.బి.యస్. చేయడానికి ప్రోత్సహించి చివరకు ఆమెను డాక్టరుగా వెస్ట్‌బెంగాల్ ఎం.బి.బి.యస్. ఫైనల్ ఇయర్ పరీక్షల్లో మూడవ స్థానంలో వచ్చేట్లు ప్రోత్సహించింది.

ఈ ముగ్గురు సిస్టర్స్ మురికి వాడల్లో సేవసాగిస్తున్నారు. కొన్ని సమయాల్లో డబ్బు వుండేది కాదు. భోజనానికి కూడ లేక పస్తులుండేవారు. మదర్ తెరీసా సంస్థలో చేరేవారు చేయవలసిన వాగ్దానమేమంటే నిరుపేద ప్రజలకు మన స్ఫూర్తిగా ఉచిత సేవ చేస్తారని ప్రమాణం చేయడమే. ఇది ప్రధానమైన వాగ్దానము. ధైర్యంగా నవ్వుతూ సేవ చేయాలి. ఎందుకంటే వాళ్ళు నిర్భాగ్యులైన పేదవారు. వారి ముఖాలలో ఏ మాత్రం కాంతి వుండదు. కళ్ళవెంట నీరు కారుతూ వుంటుంది. మీరు నవ్వుతూ సేవ చేయడం వలన ప్రభువు యొక్క ప్రేమ వారి మధ్యకు వచ్చి వెలుగులా వారియందు ప్రవేశిస్తుంది. ఏ పేదవారి దగ్గర డబ్బు తీసుకోరాదు. ఇవి ఖచ్చితంగా పాటించాల్సిన నియమాలు.

ప్రభువా ఇద్దరు సిస్టర్స్‌ను ఏర్పరచినందుకు వందనాలు. ఇంకా ఎనిమిది మంది కొరకు ప్రార్థన చేస్తున్నాను. ఆలకించి దయచేస్తే నీ పని ముందుకు తీసుకెళతాను. మూడో అమ్మాయి చేరింది. నాల్గవ అమ్మాయి చేరింది. మదర్ తెరీసా కడు పేదలైన వారు చేయి చాచి అడిగితే ఏనాడూ కాదనలేదు. ఆమె వద్ద ఉన్న ఆఖరు రూపాయి ఇచ్చి వేసేవారు. కొన్ని సమయాల్లో ప్రయాణానికి వున్న డబ్బు ఇచ్చి ఎంతో దూరం కష్టపడి నడిచేవారు.

మోజిల్, తిల్‌జాలలో వున్న రోగుల్ని మరువకుండా చూస్తుండేవారు. ఒకసారి కాలవలసిన మందులు లిస్టు పట్టుకొని మైఖేల్ గోమ్స్‌తో కలసి ఒక పెద్ద మందుల కంపెనీకి వెళ్ళి మందులు దానం చేయవలసినదిగా అర్థించింది. ఆ షాపులోని వారు తెలియక తప్పుగా ఇక్కడి వచ్చారండి మరొక చోటు చూసుకోండి అన్నప్పుడు మదర్

తెరీసా ప్రక్కనే మోకరించి ప్రభువుకు ప్రార్థన చేసింది. ఆ షాపువారు ఒక సంచీ నిండా మందులు ఇచ్చి ఇక వెళ్ళి రామ్మా అన్నప్పుడు దేవుడు మిమ్మల్ని దీవించుగాక అని వారిని ఆశీర్వదించింది. ఈ మందులు మా కంపెనీ కానుకగా భావించమని కోరారు. ఎంత చక్కని ప్రభువు తోడ్పాటు. హృదయాలు మార్చే దేవుడు, తలంపులను కలిగించే దేవుడు. ఆయన చెంత వుంటే చాలు. మనతో ఆయన పని చేయించుకునే దేవుడు అని మదర్ తెరీసా అనుకున్నారు.

కొందరు రోగులు స్పర్శ లేకుండా పడి వున్న వాళ్ళున్నారు. ఒక మనిషి పాతగా బలహీనపడి వున్నాడంటే తనను వారు కాపాడుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈగలు, దోమలు, క్రిమి కీటకాలు ఆయన గాయాలపై గ్రుడ్లు పెట్టాయి. ఒక కాలు ఈ లార్వాలతో తిని వేయబడింది. కనీసం చూడటానికి కూడా మనసు పుట్టని స్థితిలో పడియున్నాడు. అతని వద్ద వాసనకు వాంతి అయ్యే పరిస్థితి. మదర్ తెరీసా ఆ మనిషిని శుభ్రం చేసి, ఆ లార్వాలన్నీ పెరికివేసి, ఆ గాయాల్ని శుభ్రపరచి కట్టుకట్టింది. ఆ మనిషికి చేసిన ఆ సేవ యేసయ్యకే చేశాను గదా అనుకుంది. ఆ మనిషిని శుభ్రపరచి, కట్లు కట్టేటపుడు తన వద్ద వున్న సిస్టర్లతో ఇలా చెప్పింది. ఈ మనిషి యొక్క శరీరము ప్రభువైన యేసయ్యదేనని నా పూర్ణ హృదయంతో, పూర్ణాత్మతో నమ్మకుంటే, నేను ఒక్క క్షణం కూడా ఆ సేవ జరిపించలేని, భరించలేని పరిస్థితి. ఇదంతా ఎందుకు చేస్తున్నానంటే యేసయ్య దాహమును తీర్చడానికి. సిలువపై పలికిన అయిదవ మాట ఆ ప్రభువు అభ్యర్థన ఆయన ప్రేమను మిక్కిలి అల్పులైన వారికి పంచమని 'నేను దప్పిగొంటిని' సిలువపై యేసయ్య పటము క్రిందభాగములో ఈ మాటలు వ్రాసి ఆ పటాన్ని క్రీక్‌లేన్ ఇంట్లో హాలు గోడకు వ్రేలాడ దీయటం వలన చూసినపుడల్లా జ్ఞాపకం చేసుకునేవారు.

క్రొత్తగా చేరిన సిస్టరు చేతిని పట్టుకొని తన చేత్లో ఒక్కొక్క వ్రేలు ముడుస్తూ 'నీవు ఇది అంతా నాకు చేశావు' అన్న అయిదు మాటలు చెప్పేవారు. కొన్ని వారాల్లోనే ఇంకొందరు అమ్మాయిలు చేరారు. దేవుడు మదర్ తెరీసాను ఆమెకు దయచేస్తున్న విధానం ఆమెనే అబ్బుర పరస్తుండేది. కొందరైతే నమ్మశక్యంకాకుండా వుండే మదర్ తెరీసా ఆకర్షణ శక్తి అనుకున్నారు. కాని ఆమె ఎప్పుడూ దాని గురించి ఆలోచించేది కాదు. ఎందుకంటే అది ఆమె శక్తి కాదు. అది క్రీస్తు ప్రభువు వారి శక్తి వలన ఆ బిడ్డలు రాబట్టబడుచున్నారు. యేసయ్యే ఆమె శక్తి, బలము. ఆమె ఒక సంఘ సేవకురాలు కాదు. ఆమె సాయం చేసిన ప్రతి పేదవాడు యేసయ్యకు సహాయం చేసినట్లు అనుకునేది. ప్రభువు మత్తయి సువార్త 25వ అధ్యాయం 34-40 వరకు ఆయన మాటల్లో ఎవరూ చెప్పలేరన్నంత గొప్పగా చెప్పారు. "అప్పుడు రాజు తన కుడివైపున ఉన్న వారిని చూచి - నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా, రండి, లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పిగొంటిని నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి, దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చితిరి, రోగినైయుంటిని నన్ను చూడ వచ్చితిరి, చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు - ప్రభువా, ఎప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొనియుండుట చూచి ఎప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివైయుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివైయుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు - మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును'. ఇదే మదర్ తెరీసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ యొక్క కాన్‌స్టిట్యూషన్‌లోని ప్రధాన భాగమైనది. ప్రభువైన యేసయ్య మాటలు ఎప్పుడూ తన హృదయంలో పదిలంగా వుంటూ వాటి ఆచరణే ఆమె జీవిత ధ్యేయమైనందున ఏనాడూ అపజయము పొందలేదు. అపవాదికి చిక్కలేదు.

**(సశేషం)**

# తల్లిదండ్రులారా!

స్వార్థపరులైన తల్లిదండ్రులు బిడ్డలను పట్టించుకోరు. వారి పనులకు ఆటంకంగా ఉంటేనో, నిద్రపోనియ్యకుండా గోల చేస్తున్నారనో, టి.వి., చూడటానికి కుదరటం లేదనో, ఇంకా అనేక కారణాలనుబట్టి, పిల్లలను బయటకు వెళ్ళి ఆడుకోమని చెప్పడమో లేదంటే సెల్‌ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని, యూట్యూబ్ చూడమని పురమాయిస్తుంటారు. ఫ్రెండ్స్‌తో ఆడుకోడానికి బయటకు వెళ్లిన పిల్లలు ఎప్పుడు వచ్చినా తల్లిదండ్రులకు అభ్యంతరం ఉండదు. ఫ్రెండ్స్ ఎలాంటి వారు, వారితో కలిసి ఎలాంటి చెడ్డపనులు చేస్తున్నారన్నది తల్లిదండ్రులకు అనవసరం, ఇంట్లో గోల లేకుండా ఉంటే చాలు అనుకుంటారు. దేవునియందు భయభక్తులు లేని పిల్లలతో ఫ్రెండ్షిప్ చేస్తే, పిల్లలు చెడిపోకుండా ఉంటారా? ఎలీషా ప్రవక్తను అపహాస్యం చేసి శాపానికి గురయ్యింది దేవుని భయంలేని పిల్లలే కదా! అలాంటి పిల్లలతో మీ పిల్లలు స్నేహం చేస్తే బాగుపడతారా? అలా ఫ్రెండ్స్‌తో అలవాటైన పిల్లలు క్రమంగా ఇంటికి దూరమయ్యే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. బైబిల్లో 'తప్పిపోయిన కుమారుడు' సన్నివేశంలో, కుమారుడు తండ్రి దగ్గర తన ఆస్తిని తీసుకెళ్ళి దుర్వ్యాపారం చేసి పాడు చేసుకున్నాడు. అతను ఇంటి నుండి దూరమవ్వడానికి అతని చెడ్డ స్నేహితులు కారణం కాకుండా ఉంటారా? మీ పిల్లలను మీరు భరించలేకపోవడానికి కారణం మీరు కాదా? మీ పెంపకం వల్లనే కదా అల్లరి పిల్లలుగా తయారయ్యేది. చాలామంది తల్లిదండ్రులు వారి సమస్యలనుబట్టి పిల్లలను కసురుకుంటుంటారు. భార్యవల్లనో, భర్త వల్లనో, ఉద్యోగంలో వత్తిడి వల్లనో, వ్యాపారంలో చికాకుల వల్లనో మీ మనసు బాగోలేకపోతే, దాని పర్యవసానం పిల్లల మీద పడకూడదు. ఎందుకంటే,మీ సమస్యలకు పిల్లలు కారణం కాదు కదా! పుట్టినప్పటి నుండి కనీసం 3 సం॥ల వయస్సు వచ్చేవరకు పిల్లలను అనుక్షణం పర్యవేక్షిస్తూ ఎలా కని పెట్టుకొని ఉంటారో, అలాగే వారికి కనీసం 10 సం॥ల వయస్సు వచ్చే వరకైనా ప్రతి విషయంలో కూడా మీ పర్యవేక్షణ ఉండాలి. వారికి ఊహ తెలిసినప్పటి నుండే ప్రతిదీ ఆకళింపు చేసుకుంటుంటారు. అందుకే మీ సమస్యల ప్రభావం వారి హృదయం మీద పడకుండా ఉంటే, వారు తల్లిదండ్రులను హత్తుకొని ఉంటారు. చీటికిమాటికి పిల్లలను తిడుతూ, కసురు కుంటుంటే, స్నేహితులతో సంతోషంగా ఉండాలనుకుంటారు. స్నేహితులందరూ మంచివారు కాక పోవచ్చు. ఎంత ఎక్కువమంది స్నేహితులుంటే అంత త్వరగా చెడిపోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, మీ ప్రవర్తన వలన మీ బిడ్డలు స్నేహితులవైపు మళ్ళకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ మీదనే ఉంది. మీ పిల్లలు ఎంత ఎక్కువగా స్నేహితులవైపు ఆకర్షితులవుతుంటే, అంత త్వరగా మీ నుండి దూరమైపోతారని గుర్తుంచుకోండి. తల్లిదండ్రుల ప్రేమకంటే స్నేహితుల ప్రేమకు విలువ ఇస్తుంటే, బిడ్డలపట్ల మీ ప్రవర్తన ఎలా ఉందో ఒకసారి పరిశీలించుకోండి. మీ బిడ్డలు మీతోనే ఉండవచ్చునేమో కానీ, వారి మనసు మాత్రం మీతో ఉండదు. మీ బిడ్డలను దేవునియందలి భయభక్తులలో పెంచకపోవడం చాలా అనర్థాలకు దారి తీస్తుంది. సిలువ మోస్తున్న యేసుప్రభువు *"యెరూషలేము కుమార్తెలారా, నా నిమిత్తము ఏడ్వకుడి; మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి" (లూకా 23:28)* అని పలికిన మాటల ఆంతర్యాన్ని అర్థం చేసుకొని, పాపమయమైన ఈ లోకానికి అనుగుణంగా కాకుండా దేవునిలో పెంచండి. **ఇది దేవుని చిత్తమైయున్నది.**

ద్వితీయో. 6:6-9లో *"నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. **నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి,** నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను. అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింటి ద్వార బంధముల*

*మీదను నీ గవునులమీదను వాటిని వ్రాయవలెను”* అని వ్రాయబడిన ప్రకారము **‘దేవుని మాటలు’** అనగా వాక్యము ముందుగా తల్లిదండ్రుల హృదయంలో ఉండాలి, తరువాత వాటిని మీ బిడ్డలకు అభ్యసింపజేయాలి. తల్లిదండ్రుల హృదయంలో వాక్యం లేకపోతే వారి పిల్లలకు నేర్పలేరు. ఈ రోజుల్లో ఎంతమంది తల్లి దండ్రులు ప్రతిరోజూ బైబిలు చదివి వాటిని వారి పిల్లలకు నేర్పిస్తున్నారు? ఎంతమంది క్రైస్తవులు టి.వి., సెల్‌ఫోన్‌ను కాదని బైబిలుకు ప్రాధాన్యత ఇస్తున్నారు? కేవలం చర్చికి తీసుకెళ్ళేటప్పుడు తప్ప మిగతా సమయంలో బైబిలు ఎక్కడుందో కూడా తెలియ నంతగా సెల్‌ఫోన్ వాడుతున్న తల్లిదండ్రులు బిడ్డలకు దేవుని మాటలు నేర్పించేటంత సమయం ఇవ్వగలరా? ‘కూర్చుండునప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు’ పిల్లలకు దేవుని వాక్యము నేర్పడం ఈ రోజుల్లో సాధ్యమేనా? ఇప్పుడు ప్రతిఒక్కరి జీవితంలోకి సెల్‌ఫోన్ ప్రవేశించింది. **‘దేవునికి’, ‘బైబిల్‌కే’** కాదు, చివరికి కన్నబిడ్డలకు సైతం హృదయంలో స్థానం లేనంతగా సెల్‌ఫోన్ ఆక్రమించింది. తమ జీవితంలో, కుటుంబంలో అగ్రస్థానంలో ఉండాల్సిన దేవుడు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు. నోవహు జలప్రళయమునకు ముందు **‘మారుమనస్సు పొందండి’** అని అప్పటి ప్రజలకు సుమారు 100 సం॥లు సువార్త ప్రకటింపబడింది. అయినా వారు మారలేదు కాబట్టి నశించిపోయారు. ఇప్పుడు కూడా ప్రతి ఒక్కరికీ సువార్త విరివిగా ప్రకటింపబడుతున్నా ‘క్రైస్తవులే’ మారనప్పుడు ఇంక అన్యులు ఎలా మారతారు? యాకోబు 3:1లో *“నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి”* అని బోధకుల గురించి వ్రాయబడింది. అంటే, విశ్వాసులను దేవునిలో నడిపించాల్సిన వారే తప్పులు చేస్తే **‘మరి కఠినమైన తీర్పు’** ఉంటుందని హెచ్చరింప బడింది. అలాగే **‘క్రైస్తవులైనవారు’** అన్యులకు మాదిరిగా లేకుండా ఈ లోకానుసారమైన జీవితం జీవిస్తే, వారికి కూడా **‘కఠినమైన తీర్పు’** ఉంటుంది. ఎందుకంటే మీరు దేవునిలో ఉంటూ, వాక్యమును మీ హృదయములో ఉంచుకొని, మీ పిల్లలకు వాటిని అభ్యసింపజేయమని దేవుడు చెప్తే, దాని ప్రకారము నడుచుకోని క్రైస్తవ తల్లిదండ్రులకు కఠినమైన తీర్పు రాదా? క్రైస్తవులైన మీరు అన్యులకు మాదిరిగా ఉండ కపోయినా నష్టంలేదు, కనీసం మీ కన్నబిడ్డలకైనా మాదిరిగా నడుచుకుంటే, మిమ్మల్నే ఆదర్శంగా తీసుకునే పిల్లలు బాగుపడతారు. ‘కూర్చుండునప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు’ మీ బిడ్డలకు దేవుని గురించిన మాటలు చెప్పడం ఎలాగూ జరగదు. కనీసం రోజులో ఒక్క అరగంట అయినా దేవుని గురించి మీ బిడ్డలతో మాట్లాడటం వలన, దేవుడు మీకిచ్చిన బహుమానా లైన మీ బిడ్డలు దేవుని గురించి తెలుసుకొని దేవునియందు భయభక్తులు కలిగి ఉంటారు. దీనికి మీరు చేయవలసింది కొంచెము సమయం కేటాయించడమే. **ఇది దేవుని చిత్తమైయున్నది.** **(సశేషం)**


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...

**www.onlinetelugubible.net**

# క్రీస్తు యొక్క ఇన్ఫ్లూయెన్సర్

నేటికాలంలో ఇన్ఫ్లూయెన్సర్ అనే పదం వినగానే మనకు గుర్తొచ్చేది సోషల్ మీడియా, అనుచరుల సంఖ్య, ప్రజాదరణ, మెప్పుకోలు. కానీ దేవుని రాజ్యంలో ప్రభావం అనే మాటకు అర్థం పూర్తిగా భిన్నమైనది. అక్కడ ప్రభావం అనేది మన పేరు వల్ల కాదు, మనలో కనిపించే క్రీస్తు జీవితం వల్ల కలుగుతుంది. ప్రపంచం మెప్పుకోలు కోసం చూస్తే, దేవుడు విధేయత కోసం చూస్తాడు. లోకం మనుష్యులను ఆకర్షించమని నేర్పితే, యేసుక్రీస్తు మనలను శిష్యులను తయారు చేయమని పిలుస్తున్నాడు 'నా వెంట రండి, నేను మిమ్మల్ని మనుష్యలను పట్టుకునే వారిగా చేయుదును' అనే ఆయన పిలుపు నేటికీ ప్రతి విశ్వాసికి వర్తిస్తుంది.

క్రీస్తు యొక్క ఇన్ఫ్లూయెన్సర్గా ఉండాలంటే ముందుగా మనమే క్రీస్తు ద్వారా ప్రభావితులై ఉండాలి. యేసుతో గాఢమైన సహవాసం లేకుండా, ఆయన గురించి మాట్లాడే మాటలు ఖాళీ శబ్దాలుగా మారతాయి. అందుకే యేసుప్రభువు, 'నాయందు నిలిచియుండుడి నాయందు లేకుండా మీరు ఏమీ చేయలేరు' అని స్పష్టంగా చెప్పాడు. ప్రారంభ సంఘంలో శిష్యులు గొప్ప వక్తలుగా లేదా విద్యా వంతులుగా కనిపించలేదు; కానీ ప్రజలు ఒక విషయం గుర్తించారు 'వారు యేసుతో ఉండిన వారని' క్రీస్తుతో ఉన్న జీవితం మన మాటలకన్నా ముందే మన ఉనికితో సాక్ష్యమిస్తుంది. ప్రార్థన, వాక్యధ్యానం, విధేయతతో నిండిన జీవితం మనలో క్రీస్తు స్వభావాన్ని రూపుదిద్దుతుంది.

క్రీస్తు యొక్క ఇన్ఫ్లూయెన్సర్గా ఉండటం అంటే కేవలం వేదికల మీద మాట్లాడటం కాదు; మన రోజువారి జీవితం ద్వారా క్రీస్తును ప్రతిబింబించడం. యేసుప్రభువు, ***"మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి"*** (మత్తయి 5:16) అని చెప్పినప్పుడు, ఆయన ఉద్దేశం మాటల కంటే జీవితం. విశ్వాసి జీవితం ఒక తెరిచిన గ్రంథంలాంటిది ప్రపంచం చదువుతుంది. ప్రేమ, వినయం, పవిత్రత, సహనం, నిజాయితీ వంటి లక్షణాలు కనిపించినప్పుడు, అవి మనల్ని కాకుండా మనలో ఉన్న క్రీస్తును చూపిస్తాయి. అపొస్తలుడైన పౌలు అందుకే, 'సర్వ విషయముల యందు మంచిక్రియల నమూనాగా ఉండుము' అని తీతుకు ఉపదేశించాడు. మార్పు పొందిన జీవితం, మౌనంగా ఉన్నా గట్టిగా మాట్లాడుతుంది.

క్రీస్తు ప్రభావానికి కేంద్రబిందువు ప్రేమ. ప్రేమ లేని సాక్ష్యం శబ్దమే తప్ప శక్తి కాదు. యేసు ప్రభువు తన శిష్యులకు ఇచ్చిన గుర్తింపు ప్రేమే: 'మీరు ఒకరినొకరు ప్రేమించుకొనుట వలన మీరు నా శిష్యులని అందరు తెలిసికొందురు'. ఆయన ప్రేమ మాటలతో పరిమితం కాలేదు; అది సేవగా, త్యాగంగా, చివరకు సిలువగా మారింది. 'మనుష్యుని కుమారుడు సేవ చేయించుకొనుటకు కాదు, సేవ చేయుటకు వచ్చెను'. మన జీవితాలలో క్షమ, సహనం, కరుణ కనిపించినప్పుడు, ప్రజలు క్రీస్తు ప్రేమను అనుభవిస్తారు. ప్రేమ హృదయాలను తెరుస్తుంది; అప్పుడు సువార్త విత్తనం లోపల పడుతుంది.

క్రీస్తు యొక్క ఇన్ఫ్లూయెన్సర్ తాత్కాలిక ప్రశంసల కోసం కాదు, నిత్యత్వాన్ని దృష్టిలో ఉంచుకొని జీవిస్తాడు. లోక ఇన్ఫ్లూయెన్సర్లు ఈ రోజు వెలుగులోకి వచ్చి రేపు కనుమరుగవుతారు. కానీ క్రీస్తు కోసం జీవించిన జీవితం నిత్య ఫలితాన్ని ఇస్తుంది. యేసు ప్రభువు హెచ్చరించాడు: 'పరలోకమందు ధనమును కూడబెట్టుకొనుడి' (మత్తయి 6:20). ఆయన ఇచ్చిన మహా ఆజ్ఞ కూడా నిత్య దృష్టితోనే ఉంది "ర్వ జనములను శిష్యులుగా చేయుడి' (మత్తయి 28:19). అపొస్తలుడు పౌలు చెప్పినట్టు, 'నాకు జీవించుట క్రీస్తే' (ఫిలిప్పీ 1:21) అన్న జీవన దృక్పథం ఉన్నవారే నిజమైన ప్రభావాన్ని కలిగిస్తారు.

ఈ మార్గంలో మన బలం సరిపోదు. పరిశుద్ధాత్మ శక్తిపై ఆధారపడకుండా క్రీస్తు ఇన్ఫ్లూయెన్సర్గా ఉండడం అసాధ్యం.

**(మిగతాది 12వ పేజిలో)**

# నా కుటుంబము



**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

---

మానవుడు ఈ భూమి మీద కుటుంబము ఏర్పరచుకొనిన నాటి నుండి నేటి వరకు జ్ఞానములోను, ధనములోను కుటుంబము ఏర్పాటు చేసుకున్న వారందరిలో మొదటి స్థానము రాజైన సొలొమోను అగ్రజుడు. అతనికి వెయ్యి కుటుంబాలు. అయినా ఒక్కడే కుమారుడు రెహబాము. సొలొమోనుకు సంవత్సరమునకు ఇరవై ఒక్క టన్నుల బంగారం వస్తుంది. అయినా తన రాజ్యంలో కొన్ని గ్రామాలను తూరు రాజునకు అమ్ముకున్నాడు. చివరికి దేవుడు రెండుసార్లు అతనిని హెచ్చరించినా మారుమనసు పొందకుండా భ్రష్టునిగా చనిపోయాడు. ఇశ్రాయేలీయులు అందరూ ఒక్క కుటుంబమే. ఈ భ్రష్టుడైన సొలొమోను వలన ఆ కుటుంబము రెండుగా చీలిపోయింది.

దావీదు యుద్ధాలు చేసి లోకమంతటిని జయించ గలిగాడు. గాని తన కడుపున పుట్టిన బిడ్డను చూసి పారిపోవడానికి కారణం అతడు చేసిన పాపమే! యాకోబు తన చేతికర్రతో యొర్దాను దాటి పదనరాము వెళ్ళి కోట్లాది ఆస్తి దేవుని దీవెన ద్వారా సంపాదించాడు. రాత్రంతా దేవునితో పెనుగులాడి ఆశీర్వాదము సంపాదించాడు. కాని బేతేలుకు వెళ్ళమని దేవుడిచ్చిన ఆజ్ఞను మీరి షెకెమునకు వెళ్ళి పది సంవత్సరాలు దేవునికి దూరంగా జీవించినందువలన తన కుటుంబమంతా పతనమై పోయింది. ఒక్కగానొక్క కుమార్తె చెరచబడింది. పెద్ద కుమారుడు వ్యభిచారి అయ్యాడు. తన కుమారులందరు హంతకులయ్యారు. తన భార్య కూడ వ్యభిచరించింది. తన కుటుంబమంతా ప్రాణాపాయంలో పడిపోయారు. కారణం తను దేవునికి లోబడక పోవడమే! దీనంతటికి కారణం తన కుటుంబము మీద తనకు పట్టు లేకపోవడమే! తర్వాత దేవునికి లోబడి తన ఇంటి వారందరి దగ్గరి నుండి విగ్రహాలు తీసి వేయించి, తన కుటుంబాన్ని సరైన పద్ధతిలో నడిపించసాగాడు.


వేగంగా మారిపోతున్న నేటిలోకంలో నిలబడి ఆలోచించే వారు చాలా తక్కువగా ఉన్నారు. ఎవరికి వారు ఎవరింట్లో వాళ్ళు రోజూ కొంచెం సమయం తన ఇంట్లో తన బిడ్డలతోటి భార్యతోటి సమయం వెచ్చిస్తే ఒక్క నెలలోనే ఫలితం కనిపిస్తుంది. యాజకుడైన ఏలీతో నాకంటే నీ కుమారులను నీవు గొప్ప చేయుచున్నావు అంటున్నాడు దేవుడు. ఏలీని హెచ్చరిక చేసిన తర్వాత ఇరవై ఐదు సంవత్సరాలకు ఆయన దగ్గర్నుండి ఏలీ కుటుంబమునకు శిక్ష వచ్చింది.

చిన్నతనము నుండి ఏలీ కుటుంబము సంగతి దగ్గర ఉండి చూసిన సమూయేలు కూడ తన కుమారులను దేవునిలో పెంచలేదు. అందువలన ఇశ్రాయేలు జనులు తమ రాజైన దేవుని విడిచి మాకు ఒక రాజును ఇవ్వమని సమూయేలును అడిగారు.

బైబిలు గ్రంథమంతా మన చరిత్రే! అప్పుడు వారికి బైబిలు లేదు, టి.వి. ప్రసంగాలు లేవు. ఇప్పుడు మనం మన కుటుంబంతో ఎంతసేపు కాలంగడుపుతామో ఆ కుటుంబం మీద మనకు పట్టు ఉంటుంది. వృద్ధాప్యం కొరకు ఇన్సూరెన్స్ చేస్తాము. డబ్బు బ్యాంకులో వేస్తాము. కాని కుటుంబంలోనే మన బిడ్డలు మన మరణ దినము వరకు మనల్ని అంటిపెట్టుకొనే విధంగా పెంచుకుంటే భవిష్యత్తు విషయం భయపడనవసరంలేదు. బిడ్డలు దేవునికి భయపడే విధంగా మనం వాళ్ళని పెంచితే అటువంటి బిడ్డలు తల్లి దండ్రులను ఎప్పుడూ ప్రేమిస్తూనే ఉంటారు. **(సశేషం)**

## ఈ నెల ప్రశ్న - జనవరి-2026

**యోవాబు సహోదరుని పేరు ఏమిటి? (1సమూయేలు)**




మీ జవాబు (రెఫరెన్సుతో సహా) ఈ నెల 15వ తేదీలోపు 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా మాత్రమే పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో **'లక్కీడిప్'** ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 250/-లు విలువ చేసే **'అపొస్తలుడు'** అనే పుస్తకం బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం కేవలం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు (చందాదారుల పట్టికలో పేరు ఉన్నవారు) ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 15వ తేది లోపు చందా చెల్లించేవారు కూడా పాల్గొనవచ్చును. ఈ క్రింది బాక్సులో జవాబు, మీ పేరు, బుక్ సీరియల్ నంబరు వేసి ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పంపించాలి. పేరు, సీరియల్ నంబరు లేకపోతే వారి పేరు లక్కీడిప్‌లో చేర్చబడదు.

జవాబు.........................................................

పేరు...........................................................

గ్రామము................బుక్ సీరియల్ నంబరు...........

**డిసెంబరు-2025 ప్రశ్న జవాబు :**
**మహ్లోను (రూతు 4:10)**

(జవాబు మరియు రెఫరెన్సు తప్పని సరిగా వ్రాయాలి)

**జవాబులు పంపినవారు :**
1. వై. సంధ్యారాణి, ఒంగోలు, 2. బి. సరోజిని, గుంతకల్లు 3. జి. ఏంజల్ పౌలాస్, ఒంగోలు, 4. టి. క్రిస్టియానమ్మ-నందికొట్కూరు, 5. కె. మేరిపవిత్ర-మంచిర్యాల

## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| **పి.వి.కెరోలిన్, గుంటూరు** | **(12-12-25)** | **10000** |
| యు. అనిత, సిరివెళ్ళ | (09-12-25) | 5000 |
| ఈ.సి.సుగుణమ్మ, పులివెందుల | (08-07-25) | 5000 |
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| బి. ప్రభువరకుమార్, రామన్నపేట | (24-06-25) | 3000 |
| కె. రజిని, నరసరావుపేట | (15-06-25) | 3000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (06-07-24) | 3000 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | (26-11-25) | 2000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (22-08-25) | 2000 |
| పి. జయదేవి, గుంటూరు | (03-07-25) | 2000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు | (22-01-24) | 1500 |
| కొడవటికంటి అశోక్‌కుమార్, ఒంగోలు | (09-08-25) | 1000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (27-03-25) | 1000 |
| జి. కమలాకర్, ఒంగోలు | (03-03-25) | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (09-11-24) | 1000 |
| జి.మాణిక్యమ్మ, అనంతపురం | (25-03-24) | 1000 |
| డి. ప్రభావతి, కొడవకల్లు, కృష్ణాజిల్లా | (12-12-25) | 800 |
| పి. దేవదానం, గుంటూరు | (17-10-25) | 500 |
| యం. విల్సన్ సామ్యేల్, నెల్లూరు | (08-09-25) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (04-09-25) | 500 |
| ఆర్. జయమ్మలాబాను, గుంతకల్లు | (16-07-25) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (12-03-25) | 500 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (25-12-24) | 500 |
| బి. జయరావు, బుచ్చిరెడ్డిపాలెం | (06-11-24) | 500 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (10-11-24) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-10-24) | 500 |
| కె. ఆదిలక్ష్మి, డిస్ట్రిక్ట్ లైబ్రరి, ఒంగోలు | (24-09-24) | 500 |
| బి. సరోజిని, గుంతకల్లు | (06-05-25) | 400 |
| సిహెచ్. దయరాజు, రామానుజపురం | (05-11-25) | 350 |
| కె. మార్టిన్‌మధుచరణ్, పులివెందుల | (18-10-25) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (08-09-25) | 350 |
| పి. స్వప్న, పాల్వంచ | (09-08-25) | 350 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (06-08-25) | 350 |
| జి. ఏంజల్ పౌలాస్- ఒంగోలు | (02-08-25) | 350 |
| జి. రవి, వేల్పూరు | (12-07-25) | 350 |
| స్వయంప్రభ, చిలకలూరిపేట | (14-06-25) | 350 |
| యస్. రాజశేఖర్, కర్నూలు | (04-06-25) | 350 |
| జి. దేవదాసు, నంద్యాల | (05-04-25) | 350 |
| జి. కళావతి జాకబ్, ఒంగోలు | (03-04-25) | 350 |
| ఆర్.ఆర్.కె.పీటర్-విశాఖపట్నం | (23-03-25) | 350 |
| పి. జాన్‌బాబు-గోపాలపురం | (21-03-25) | 350 |
| ఎ. ప్రభుచరణ్-జగిత్యాల | (19-03-25) | 350 |
| పి. నీలిమారాజారత్నం, ఉయ్యూరు | (14-03-25) | 350 |
| సిహెచ్. శైలజ, విజయవాడ | (04-04-25) | 200 |

**చిన్నపిల్లల పేజి**

# నమ్మదగిన దేవుడు

న్యూ ఇయర్ రోజు జోసఫ్ తలిదండ్రులతో కలిసి చర్చ్‌కి వెళ్ళాడు. ఆరాధన ముగించుకొని ఇంటికి వచ్చాక 'మమ్మీ నా వాగ్దానం ఏంటి? నాకు నేర్పించవా?' అని అడిగాడు జోసఫ్ తల్లిని. తప్పకుండా అంటూ జోసఫ్ వాగ్దానం తీసి ఇలా చదివింది తల్లి. "మీకేది ఇష్టమో అడుగుడి. అది మీకు అనుగ్రహింపబడును" (యోహాను 15:7). నీకేది ఇష్టమో దేవున్ని అడిగితే దేవుడు ఇస్తాను అంటున్నాడు' అని చెప్పి కిచెన్‌లోకి వెళ్ళింది తల్లి.

తన వాగ్దానం విన్న జోసఫ్‌కి ఎక్కడ లేని సంతోషం కలిగింది. వెంటనే దేవున్ని తన ఫేవరెట్ ఫైర్‌ఫాక్స్ సైకిల్ అడగాలి అని ఆలోచన వచ్చింది. బ్రాండెడ్ సైకిల్ అంటే ఖరీదెక్కువ, ఉన్న సైకిల్‌ని వాడుకో అన్న డాడీ మాటలు గుర్తుకు వచ్చాయి. వెంటనే పరిగెత్తుకుంటు తల్లి వద్దకు వెళ్ళి 'మమ్మీ, మమ్మీ మన దగ్గర డబ్బు లేకపోయినా దేవున్ని అడిగితే ఇస్తాడా?' అన్నాడు అమాయకంగా. జోసఫ్ ప్రశ్నకు ముచ్చట వేసి ఖచ్చితంగా 'ఇస్తాడు, అయితే దేవుడు ఇచ్చే వరకు ఓపికగా ప్రార్థించాలి' అన్నది తల్లి. 'ఓకే మమ్మీ ఈ రోజు నుండి డైలీ పార్థిస్తా' అన్నాడు జోసఫ్. 'నిజంగానా,?' అడిగింది తల్లి. 'ప్రామిస్, రోజు ప్రేయర్ చేస్తాను' అని తన రూంలోకి పరిగెత్తాడు. ఆ రోజు నుండి జోసఫ్ ప్రతి దినం వాగ్దానం గుర్తు చేసుకొని సైకిల్ కొరకు ప్రార్థించసాగాడు.

స్కూల్లో ప్రవీణ్, జోసఫ్‌లు మంచి స్నేహితులు. ఒకరోజు ప్రవీణ్, 'సాయంత్రం మీ ఇంటి ప్రక్కనున్న పార్కులో ఆడుకుందామా? అక్కడైతే జారుదు బల్ల, స్పిన్నర్స్, క్లైంబర్స్ అన్ని ఉంటాయి కదా' అన్నాడు. ఇంటికి వెళ్ళిన ప్రవీణ్ తన తల్లిదండ్రులతో కలసి బంధువుల ఇంటికి వెళ్లవలసి రావడంతో ప్రవీణ్ పార్క్‌కి రాలేదు. జోసఫ్‌కి ప్రవీణ్ మీద కోపం వచ్చింది. మరునాడు స్కూల్‌లో ప్రవీణ్ జోసఫ్‌కి సారీ చెప్పాడు. అయినా జోసఫ్ ప్రవీణ్‌తో మాట్లడలేదు, అతనితో కలసి లంచ్ చేయలేదు, ఆడుకోలేదు. రెండు రోజులు గడిచాయి. చివరికి ప్రవీణ్, జోసఫ్ ఇంటికి వచ్చి పార్కులో ఆడుకుందామా అని అడిగాడు. జోసఫ్‌కి ప్రవీణ్‌తో ఆడుకోవాలని ఉంది కాని కోపంగా కూడా ఉంది. ఎంతో సమయం నుండి ప్రవీణ్ జోసఫ్‌ను బ్రతిమిలాడటం చూసిన తల్లి కలుగజేసుకొని 'సారీ చెప్తున్నాడు కదా, అన్ని మర్చిపోయి చక్కగా ఆడుకోండి' అన్నది. 'సారీ చెప్తే సరిపోతుందా? ఆ రోజు నేనెంత ఎంత ఎదురుచూశానో అన్నాడు బుంగమూతి పెట్టుకొని. 'నువ్వు కూడా ప్రామిస్ బ్రేక్ చేశావుగా మరి నీకేం పనిష్మెంట్ ఇవ్వాలి?' అంది తల్లి. 'నేనేమి ప్రామిస్ బ్రేక్ చెయ్యలేదే' అన్నాడు ప్రశ్నార్థకంగా. డైలీ జీసస్‌కి ప్రేయర్ చేస్తానని తను తల్లితో చేసిన ప్రామిస్ గుర్తువచ్చి 'సారీ మమ్మీ నేను నీతో చేసిన ప్రామిస్ మర్చిపోయాను' అన్నాడు దీనంగా.

తల్లి జోసఫ్‌ను ముద్దాడి, 'పర్లేదులే అయినా నువ్వు సారీ చెప్పాల్సింది నాకు కాదు దేవునికి. దేవునితో డైలీ మాట్లాడ తాను అని చెప్పి దేవుడు నీ కోసం ఎదురుచూస్తుంటే నీవు ఆయన్ని మర్చిపోయావు కాబట్టి నువ్వు దేవున్ని క్షమాపణ అడగాలి' అన్నది. 'దేవుడు నా కోసం వెయిట్ చేశాడా మమ్మీ?' అని అడిగాడు జోసఫ్ అమాయకంగా. 'ప్రవీణ్ వస్తాను అంటే నువ్వు ఎదురు చూశావు కదా అలానే, జీసస్ కూడా నువ్వు తనతో మాట్లాడటానికి వస్తావనీ డైలీ నీకోసం వెయిట్ చేస్తుంటాడు' అన్నది తల్లి. 'అయితే...' అంటూ ఆగిపోయాడు జోసఫ్. 'అవును, ప్రవీణ్ రాకపోతే నువ్వు బాధపడినట్లే నువ్వు రానందుకు జీసస్ బాధపడ్డాడు. అయితే ఇప్పుడేలా? జీసస్‌కి నా మీద కోపం వచ్చి ఉంటుందేమో అని ఏడ్పుముఖం పెట్టాడు జోసఫ్. ప్రవీణ్ చేసిన తప్పుకు నిన్ను క్షమాపణ అడిగినట్లే నువ్వు కూడా యేసయ్యను క్షమాపణ అడిగితే ఆయన తప్పకుండా క్షమిస్తాడు. అయితే ఇంకెప్పుడు నువ్వు చేసిన ప్రామిస్‌ను మరిచిపోకూడదు.

యేసయ్యను బాధపెట్టకూడదు' అన్నది తల్లి.

జోసఫ్ కళ్ళు మూసుకొని 'యేసయ్య నేను ప్రామిస్ బ్రేక్ చేసి, నిన్ను బాధపెట్టాను నన్ను క్షమించు నువ్వు నాకు బ్రాండెడ్ సైకిలివ్వకున్న పర్లేదు మరెన్నడూ ఇలా చేయను నన్ను క్షమించు యేసయ్య ఆమెన్' అని ప్రార్థన ముగించి, ప్రవీణ్‌వైపు చూసి హృదయపూర్వకంగా నవ్వాడు. 'మమ్మీ నేను ప్రవీణ్ పార్కులో ఆడుకొని వస్తాము' అని చెప్పి ప్రవీణ్ చేయి పట్టుకొని పార్కులోకి పరుగెత్తాడు జోసఫ్. వారిద్దరు వచ్చేసరికి ఘుమఘుమలాడే వేడి వేడి న్యూడిల్స్ ప్లేట్స్ స్వాగతం పలికాయి. ఆ తరువాత యేసయ్యతో మాట్లాడటం ఎప్పుడూ మరువలేదు జోసఫ్.

ఒకరోజు జోసఫ్ తన ఇంటి వరండాలో ప్యాక్‌చేసి ఉన్న ఒక సైకిల్ చూసి ఆశ్చర్యంగా, ఆనందంగా కొంత అనుమానంతో తల్లి వద్దకు వెళ్ళి 'మమ్మీ మమ్మీ ఆ సైకిల్ ఎవరిది? నాకేనా? డాడీ తెచ్చాడా?' అని అడిగాడు. ఇంతలో జోసఫ్ వాళ్ళ డాడీ అందుకొని 'ఆ సైకిల్ నా స్నేహితుడు వాళ్ళ అబ్బాయి కొరకు కొన్నాడు. వాళ్ళు అమెరికా షిఫ్ట్ అవుతూ ఈ సైకిల్ నీకివ్వమని చెప్పి ఇక్కడ పెట్టి వెళ్ళాడు ఇది నీదే' అన్నాడు. జోసఫ్ కళ్ళు మెరిశాయి 'ఏ కంపెనీ డాడీ? ఏ కలర్? గేర్ సైకిలేనా? డిస్క్ బ్రేక్స్ ఉన్నాయా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. 'నేను చూడలేదు, దా చూద్దాం అంటూ తండ్రీ కొడుకులు అన్‌ప్యాక్ చేయగా అది ఫైర్‌ఫాక్స్ కంపెనీ సైకిల్. అందులోను 21 గేర్ సైకిల్. జోసఫ్ ఆనందంతో కేకలు పెట్టసాగాడు. జోసఫ్ 'మమ్మీ, మమ్మీ నా కొత్త సైకిల్ చూద్దువురా' అంటూ సైకిల్ చూపించి సంతోషంతో తల్లిని కౌగిలించుకున్నాడు.

యేసయ్య వాగ్దానం చేసి నెరవేరుస్తాడని జోసఫ్‌కు అర్థమైంది. యేసయ్యకు మనస్సులోనే థ్యాంక్స్ చెప్పి సంతోషంగా సైకిల్ రైడ్‌కి వెళ్ళాడు జోసఫ్.

***"వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము" హెబ్రీ 10:23***

## బైబిల్ పద వినోదము-12 జవాబులు

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మా | రు | మ | న | స్సు | గ | ఇ | ధూ | ది | దూ | ము | న | స | హో | సిం |
| క | ద | ర్శ | న | ము | లి | ము | ప | వి | లం | త | జ | ప్ర | గో | ము |
| ద | న్య | రి | కి | ము | ల | హే | వే | స్మ | ప్ర | ధా | న | ము | ని | ణ్యా |
| వు | బో | క | ళ | గ | య | త్రై | ది | య | లు | క | ల | క | లు | ర |
| ము | ప | బో | మ | హా | సం | బే | క | ము | గ | బ్రి | యే | లు | ద్రా | అ |
| ర | రి | సు | యే | న | సం | జ్ఞ | లు | మై | ర | తి | క | ష | గొ | తో |
| గా | శు | వ | సు | బా | ప్తి | స్మ | ము | ర్త | న్న | ము | లే | ష | రూ | యె |
| బం | ద్ధా | మీ | క్రీ | ను | యూ | దా | నే | సు | ము | న | ణి | బ్రా | సాం | మా |
| కు | త్ర | తె | స్తు | లి | ప | శు | వు | ల | పా | క | య | ను | సు | జే |
| ను | అ | బీ | యా | న్నా | చు | యు | ప | స్కా | పం | డు | గ | హో | మె | డు |
| అ | దా | న | జ | రే | తు | ఏ | వీ | దా | వీ | దు | దు | యో | యో | రు |
| వ | దు | మ | అ | మం | ణ | లీ | పు | హే | రో | దు | ట్ట | ప | ను | మా |
| మా | జె | రి | ర్కె | యొ | నే | స | సే | డు | వా | గ | మూ | డు | ర | కు |
| న | క | య | లా | ర్దా | కు | బె | యో | ర | కొ | మీ | డు | కు | క్ష | య |
| ము | ర్యా | పు | యు | ను | ట్టి | తు | యు | న్నా | ర్తి | వ | క్ర | చ | డు | ప్రి |

**జవాబులు పంపినవారు :**

1. యం. స్వయంప్రభ–చిలకలూరిపేట, 2. దయరాజు–రామానుజపురం, 3. పి. జెర్మియా–చిన్నరావూరు, 4. బి. సరోజిని–గుంతకల్లు, 5. కె.సత్యశైలజ–బొమ్మూరు, 6. వై. సంధ్యారాణి–ఒంగోలు, 7. జి. ఏంజల్‌పౌలాస్–ఒంగోలు, 8. పి.ప్రభుకుమార్–ఒంగోలు, పి.విజయ కుమారి–ఒంగోలు, 9. పి. కేథరిన్‌డెస్మండ్–ఒంగోలు, 10. టి. క్రిస్టియానమ్మ– నందికొట్కూరు, 11. యస్. జాన్‌బాబు–ఒంగోలు, 12. కె. మార్టిన్ మధుచరణ్–పులివెందుల, 13. టి. షారోన్‌కుమారి–సింగరాయకొండ, 14. కె. మేరిపవిత్ర– మంచిర్యాల


## కొడవటికంటి రచనలు

**అపొస్తలుడు** – రూ. 250/-
(అపొస్తలుడైన పౌలు కథ – నవల)

**జప్నత్పనేహు** – రూ. 250/-
(యోసేపు కథ – నవల)

**నా చిత్తానుసారుడు** రూ. 250/-
(దావీదు కథ – నవల)

**మిక్కిలి సాత్వికుడు** రూ. 150/-
(మోషే కథ – నవల)

**గోత్రకర్త** (యాకోబు కథ–నవల) రూ. 250/-

# బైబిల్ పద వినోదం - 13

## యెహోషువ - న్యాయాధిపతులు

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించ కూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి. మిగిలిన అక్షరాలను ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు సమకూర్చి వచ్చిన వాక్యమును క్రింద బాక్స్‌లో వ్రాయండి.

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రా | ఈ | ధ | ర్మ | జ | ను | ప | క | ట్టె | శా | బు | హో | రా | జు | స్త్ర |
| నీ | మ | ను | ము | జా | థ | రా | బో | దె | బి | ఇ | రె | గ్రం | న | మి |
| వు | బో | త్లే | ధిం | ప | గా | క | త | ప్పి | లా | బ్సా | క్కో | పో | క | ద్యా |
| ఏ | దా | దు | హి | తి | మ్న | త్సె | ర | హు | ము | ను | న్హ | డ | కూ | నీ |
| లో | ని | లో | బా | రా | కు | వ్రా | ను | య | యె | బ | ఏ | రు | డి | యు |
| ను | ఏ | యె | హో | షు | వ | కా | న్ని | తొ | ట | రి | వా | న | ష్గ | లు |
| టి | హూ | ప్ర | కా | ర | ఆ | ము | తో | గ | చే | యు | కో | ట | కు | ష |
| ఫి | దు | త్త | గి | యె | గ్ర | లా | జా | రు | వు | లు | యే | త్నీ | ఒ | నీ |
| లి | ప | డు | ద్యో | రు | న | ట్లు | దె | దా | ది | వా | రా | త్ర | ము | దా |
| ష్తీ | స్వా | నిం | ను | బ్బ | మా | రు | లీ | ర | ను | బ్దో | అ | ధ్యా | యె | ని |
| యు | స్థ్వ | న్నె | చి | య | నో | యీ | లా | ము | న | కా | యె | కు | డ | ఫ్తా |
| లు | ము | పు | షె | లు | హ | యా | ను | నా | మా | లే | తి | లె | నీ | ల |
| ర్గ | ము | యె | ఫె | ను | ను | వ | యో | ర్ధి | జీ | బు | మ్నా | మె | ల్ల | ను |
| గా | బు | క్క | లా | నూ | చ | ని | బి | కొ | సి | రు | తు | బీ | జే | ర్దా |
| టో | ప్ర | వ | స | మ్సో | ను | ర్తిం | గి | యి | హో | చె | ద | అ | వు | యొ |

పేరు.......................గ్రామము.......................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు.......................

**'బైబిలు పద వినోదము-13'** పూర్తి చేసిన తర్వాత పేరు, ఊరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి ఈ పేజీని ఫోటో తీసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకపోతే వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| నూను | హాయి | తోలా | యెఫ్తా | గాజా | టోబు |
| యెహోషువ | ఒత్నీయేలు | గిబియోను | రామత్లేహి | ఏన్హక్కోరె | రాహాబు |
| కాలేబు | యెఫున్నె | యెరికో | సమ్సోను | అబ్దోను | ఏలోను |
| ఇబ్సాను | యాయీరు | ఏహూదు | దెబోరా | షమ్గరు | గిద్యోను |
| ఆకాను | స్వాస్థ్యము | మానోహ | తిమ్నాతు | దెలీలా | బారాకు |
| యొర్దాను | కనజు | నాజీరు | షెఫెలా | బిలాము | తొగరుదారము |
| మిద్యానీయులు | అబీమెలెకు | యెరుబ్బయలు | తిమ్నత్సెరహు | ఫిలిష్తీయులు | జనుపకట్టె |

**పై పదాలను గుర్తించిన తర్వాత మిగిలిన అక్షరాలను సమకూర్చి, వచ్చిన వాక్యమును ఇక్కడ వ్రాయండి.**

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

(యెహో. 1:8)

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _